RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్‌లు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,263 | పేజీలు -12 | శనివారం -25 - జూలై - 2026 | వెల రూ.2/-

## కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. కీలక ఆదేశాలు జారీ



- కోర్టు విచారణలను విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- అనుమతి లేకుండా వీడియోలను అప్‌లోడ్ చేయడంపై నిషేధం
- కోర్టులు ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అన్న జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి

2లో

## విద్యార్థులను దేశ శత్రువుల్లా చూస్తోంది.. కేంద్రంపై సోనియా తీవ్ర విమర్శలు



- నీట్ నిరసనలపై పోలీసు చర్యలను ఖండించిన సోనియా
- జులై 20 నాటి ఘటన దేశాన్ని కలచివేసిందని వ్యాఖ్య
- లాఠీచార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగంపై ఆగ్రహం
- విద్యా రంగాన్ని కేంద్రం నిర్వీర్యం చేసిందని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల మూత.. ప్రైవేటు పాఠశాలలు పెరిగాయని విమర్శ

2లో

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. నెరవేరనున్న ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం

- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియకు వేగంగా అడుగులు



2లో

- ఆగస్టు మూడో వారంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే అవకాశం

# పేపర్ లీక్ చేస్తే పదేళ్ల జైలు, రూ.10కోట్ల జరిమానా?

## పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం

- ★బిల్లుకు క్యాబినెట్ ఆమోదం
- ★దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు
- ★నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు
- ★సోమవారం లోక్‌సభకు సవరణ బిల్లు వచ్చే ఛాన్స్




ఢిల్లీ: పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల

# మీకు మార్కులు తగ్గితే లోకేశ్‌కు మార్కులు తగ్గినట్టే

## రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి

- ★'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్, 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్ ఆవిష్కరణ
- ★ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడి
- ★గత ప్రభుత్వ అప్పులను తీరుస్తూనే సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామని స్పష్టీకరణ



అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మార్కులు తగ్గితే, అది విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు మార్కులు తగ్గినట్లేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించారని, విద్యారంగంపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని మిగతా 2 లో



2లో

## వైజాగ్‌లో అదానీ ఎనర్జీకి రూ. 8,500 కోట్ల భారీ ప్రాజెక్ట్

- ఏపీలో రూ. 8,500 కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును దక్కించుకున్న అదానీ ఎనర్జీ
- వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా

## విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి: కేటీఆర్

### నీట్ వ్యవహారంపై బీఆర్ఎస్ భారీ ధర్నా

- జన్మదిన వేడుకలు రద్దు చేసుకొని పాల్గొన్న కేటీఆర్
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులపై పోలీసు చర్యల ఖండించిన నేత
- 'ఇది భయపడే జనరేషన్ కాదు' అని వ్యాఖ్య



హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ మిగతా 2 లో



## విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..

### గాయపడిన విద్యార్థిని చూపిస్తూ రాహుల్ గాంధీ ఆరోపణలు

- గాయపడిన విద్యార్థులను పరామర్శించిన రాహుల్
- సాహిల్ కంటికి తీవ్ర గాయమైందని వెల్లడి
- చూపుపై వైద్యులు సందేహం వ్యక్తం చేశారన్న నేత
- శాంతియుత నిరసనపై దమనకాండ అని విమర్శ
- పెల్లెట్ వాడలేదని ఢిల్లీ పోలీసుల ఖండన

ఢిల్లీ: నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై ఆందోళన చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. మిగతా 2 లో




2లో

## గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు.. ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం

- వచ్చే ఏడాది నాటికి గిరిజన ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు
- ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి 1.10 లక్షల మంది విద్యార్థులు చేరారన్న మంత్రి
- తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం



## పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

- మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ జోరుగా ప్రచారం
- ఆ ప్రచారంలో నిజం లేదన్న మల్లారెడ్డి
- కేటీఆర్ ను సీఎంగా చూడటమే తన లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్: రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా

# 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లు.. జనావాసాల పరిధిలోనే ఉండాలి

## క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష

- ★పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలి
- ★ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముంది
- ★ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది



హైదరాబాద్: నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. మిగతా 2 లో




2లో

## పీఓకేలో నరమేధం.. ఐరాసలో పాకిస్థాన్‌ను ఏకిపారేసిన భారత్

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అణచివేతపై ఐరాస మౌనాన్ని తప్పుబట్టిన భారత్
- ఇతర దేశాలపై స్పందించే ఐరాస.. పాక్ దురాగతాలను ఎందుకు పట్టించుకోవట్లేదని నిలదీత
- పీఓకేలో నిరసనకారుల హత్యలు, ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్‌ను ప్రస్తావించిన భారత్
- జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మరోసారి స్పష్టీకరణ
- పాకిస్థాన్‌లో సైన్యం రాజ్యాంగ కుట్రకు పాల్పడిందని ఆరోపణ

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# మీకు మార్కులు తగ్గితే లోకేశ్‌కు మార్కులు తగ్గినట్టే

విద్యారంగంపై ఆయనకున్న నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. విద్యారంగంలో మార్పు తీసుకురావాలన్న తపనతో ఆయన పనిచేస్తున్నారని, ఇప్పటికే ప్రభుత్వ స్కూళ్లలో కనిపిస్తున్న మార్పులు చూస్తుంటే ఆనందంగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్' సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "కొత్త జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారి ఇక్కడికి వచ్చాను. ఇవాళ నేను కూడా టీచర్‌ను అయ్యాను, నేర్చుకోవడానికి విద్యార్థిని అయ్యాను, తల్లిదండ్రులకు చెప్పడానికి మెంటర్‌గా మారాను" అని అన్నారు. పిల్లల భవిష్యత్తు బాధ్యతను తల్లిదండ్రులిద్దరూ తీసుకోవాలని, అప్పుడే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు ప్రారంభమయ్యాయని, దీని ఫలితంగానే ప్రైవేట్ పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇదే ప్రభుత్వ స్కూళ్ల సత్తా అని గర్వంగా ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, వారికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**'బడి కోసం' పోర్టల్ ఆవిష్కరణ.. వెల్లువెత్తిన విరాళాలు**

ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన 'డ్రగ్స్ వద్దు బ్రో' హ్యాండ్‌బుక్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన 'బడి కోసం' డోనర్ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభించిన వెంటనే రంపచోడవరం హైస్కూల్‌కు మీ-సేవ ఆపరేటర్ చిట్టిబోయిన ఉదయ్ కుమార్ లక్ష రూపాయల విరాళం ప్రకటించగా, నెల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు పారిశ్రామికవేత్త పూర్ణచంద్రరావు రూ.4 కోట్లు విరాళం ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు నింపింది.

**ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ పాలన**

రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మనసుండి కాబట్టే 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెట్టిందని విమర్శించారు. తాము ఆ ఆస్తులను విడిపిస్తూ, అధిక వడ్డీల భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నుంచి, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన ఠంచనుగా జీతాలు, పెన్షన్లు ఇస్తున్నామని గుర్తుచేశారు. ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే, సంక్షేమం-అభివృద్ధిని సమన్వయం చేస్తున్నామన్నారు.

**ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు భవిష్యత్**

ఉపాధ్యాయులకు సముచిత గౌరవం ఇస్తున్నామని, పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా, తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని పూర్తిచేశామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నియమితులైన కొత్త ఉపాధ్యాయులను అభినందించారు. విశాఖకు గూగుల్ వంటి సంస్థలను తీసుకువస్తున్నామని, ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే, రాష్ట్రంలోనే పెద్ద ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. అనంతరం గంజాయి సాగును నిర్మూలించి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తామని, జీవో నెంబర్-3పై చర్చించి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలలకు పక్కా భవనాలు.. ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం

అమరావతి: వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో సొంత భవనాలు లేని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మిస్తామని, శిథిలావస్థలో ఉన్నవాటిని ఆధునికీకరిస్తామని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో పెరిగిన విశ్వాసంతో ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇది రెండేళ్ల తమ ప్రభుత్వ కృషికి నిదర్శనమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణల ఫలాలను వివరించారు. "మనందరి రెండేళ్ల కృషి ఫలించింది. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు చూస్తున్నాం. ఇది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమష్టి విజయం. వారే ప్రభుత్వ పాఠశాలలకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు" అని లోకేశ్ అన్నారు. తన నియోజకవర్గమైన మంగళగిరిలో ఒక తల్లి తన బిడ్డకు ప్రభుత్వ పాఠశాలలో సీటు ఇప్పించాలని అడగడం తనను ఆశ్చర్యపరిచిందని, ప్రభుత్వ బడుల్లో సీట్లకు డిమాండ్ పెరగడం ఉపాధ్యాయుల కఠోరశ్రమకు నిదర్శనమని కొనియాడారు.

**విద్యా వ్యవస్థలో సంస్కరణల వెల్లువ**

విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొస్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చానని, ఆ మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నామని లోకేశ్ తెలిపారు. ఇందులో భాగంగానే 'తల్లికి వందనం' పథకాన్ని గత ప్రభుత్వానికి భిన్నంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ వర్తింపజేస్తున్నామని స్పష్టం చేశారు. 2025లో 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు, 2026లో 67.47 లక్షల మందికి రూ. 10,120 కోట్లు అందించామని గణాంకాలతో సహా వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, పారదర్శకమైన టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొచ్చామని తెలిపారు. డొక్కా సీతమ్మ పేరుతో ప్రాంతీయ రుచులకు అనుగుణంగా మెనూతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ కిచెన్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు కిట్స్ అందిస్తున్నామని, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం శనివారాల్లో 'నో బ్యాగ్ డే' అమలు చేస్తున్నామని వివరించారు. ఇంటర్ విద్యార్థులకు కూడా స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజనాన్ని విస్తరించినట్లు తెలిపారు.

**విలువలతో కూడిన విద్యే లక్ష్యం**

విలువలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించుకున్నామని లోకేశ్ చెప్పారు. 'తల్లికి చెప్పలేని పనేదీ చేయొద్దు' అనే ఆయన మాట ఎంతో శక్తిమంతమైనదని, ఆ విలువలను విద్యార్థుల్లో నింపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలను కించపరిచే ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, "మహిళల జోలికొస్తే లోకేశ్ అన్న తోలు తీస్తాడు అని వార్నింగ్ ఇవ్వండి" అంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితంలో తల్లి, గురువు పాత్రను గుర్తుచేస్తూ, ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక గొప్ప తల్లి, ఒక గొప్ప గురువు ఉంటారని అన్నారు. ఈ ఏడాది టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రికార్డులు సృష్టించారని, చరిత్రలో తొలిసారిగా టాపర్ల ఫొటోలతో ప్రభుత్వమే ప్రకటనలు ఇచ్చిందని గుర్తుచేశారు. "మీ మార్కులే నా ప్రోగ్రెస్ రిపోర్ట్. మీరు బాగా చదివితేనే సీఎం నాకు మంచి మార్కులు వేస్తారు. నా భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది" అని విద్యార్థులతో అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడిచిన రంపచోడవరం గడ్డపై మెగా పీటీఎం నిర్వహించడం గర్వంగా ఉందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

## పీఓకేలో నరమేధం.. ఐరాసలో పాకిస్థాన్‌ను ఏకిపారేసిన భారత్

ఢిల్లీ: పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సహా పాకిస్థాన్ వ్యాప్తంగా జరుగుతున్న తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనలపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) మౌనం వహించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. ఇతర దేశాల్లోని ఇలాంటి పరిణామాలపై గొంతెత్తే ఐరాస.. పాకిస్థాన్ విషయానికి వచ్చేసరికి ఎందుకు మౌనంగా ఉంటోందని నిలదీసింది. ఐరాస భద్రతా మండలిలో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో పాకిస్థాన్ మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా, భారత్ ఘాటుగా స్పందించింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీశ్ మాట్లాడుతూ.. 'శాంతియుత వివాద పరిష్కార యంత్రాంగాలను బలోపేతం చేయడం' అనే అంశంపై జరిగిన చర్చలో పాకిస్థాన్ నిజస్వరూపాన్ని ప్రపంచం ముందుంచారు. "పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లో జరుగుతున్న పరిణామాలు పాకిస్థాన్ అసలు నైజాన్ని పూర్తిగా బట్టబయలు చేస్తున్నాయి. అక్కడ కశ్మీరీల ప్రాథమిక హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛను పాకిస్థాన్ దశాబ్దాలుగా కాలరాస్తోంది. ఇది ఇప్పుడు జరుగుతున్నది కాదు, దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా పాక్ అనుసరిస్తున్న వ్యూహంలో భాగం" అని హరీశ్ స్పష్టం చేశారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న కశ్మీరీలను పాక్ ప్రభుత్వం కిరాతకంగా అణచివేస్తోందని భారత్ ఆరోపించింది. "గత జూన్ నుంచి ఇప్పటివరకు పాక్ భద్రతా దళాల చేతుల్లో 34 మంది కశ్మీరీలు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే జులై 14న తారార్‌ఖల్‌లో ఆరుగురు కశ్మీరీలను పాక్ దళాలు హతమార్చాయి" అని హరీశ్ వివరించారు. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం ఎలా ఖూనీ అవుతోందో కూడా భారత్ ఎత్తిచూపింది. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను కల్పిత ఆరోపణలతో జైల్లో పెట్టడం, ఆయన పార్టీ పీటీఐని ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకోవడం వంటి చర్యలను ప్రస్తావించింది. దేశ చరిత్రలో నిరంతరం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పాలన సాగిస్తున్న పాక్ సైన్యం.. రాజ్యాంగంలోని 27వ సవరణ ద్వారా రాజ్యాంగ కుట్రకు పాల్పడిందని విమర్శించింది. ఈ సవరణ ద్వారా సైనిక ఉన్నతాధికారులకు జీవితకాలం పాటు క్రిమినల్ విచారణ నుంచి మినహాయింపు కల్పించారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మతపరమైన కల్పిత కథనాలను ప్రచారం చేయడం మానుకుని, పాకిస్థాన్ తన సొంత సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హరీశ్ హితవు పలికారు. "జమ్మూ కశ్మీర్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగం. ఈ వాస్తవాన్ని పాకిస్థాన్ జీర్ణించుకోలేకపోవచ్చు. ఇక్కడ పరిష్కారం కాని ఏకైక సమస్య.. భారత సార్వభౌమ భూభాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకోవడమే" అని ఆయన స్పష్టం చేశారు.

## మరోసారి ట్రంప్ టారిఫ్‌ల మోత.. భారత్ సహా 60 దేశాలపై పన్నుల భారం!

ఢిల్లీ: అమెరికా వాణిజ్యాన్ని పునర్నిర్మించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పన్నుల విప్లవాన్ని వేగవంతం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చే షాక్‌ల నుంచి తప్పించుకుంటూ, స్థానిక అమెరికన్ కార్మికుల ప్రయోజనాలను కాపాడటమే ధ్యేయంగా ట్రంప్ సర్కార్ సరికొత్త 'టారిఫ్ అస్త్రాన్ని' ప్రయోగించింది. వెట్టిచాకిరీ ద్వారా తయారయ్యే ఉత్పత్తుల దిగుమతులపై కఠిన ఆంక్షలు విధించడంలో విఫలమయ్యారనే నెపంతో భారత్, చైనా, బ్రిటన్ సహా దాదాపు 60కి పైగా ప్రపంచ భాగస్వామ్య దేశాలపై 10 శాతం నుండి 12.5 శాతం వరకు కొత్త దిగుమతి సుంకాలను విధిస్తున్నట్లు శ్వేతసౌధం ప్రకటించింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వెట్టిచాకిరీ ఉత్పత్తులపై ఎలాంటి చట్టపరమైన నిషేధాలు లేని చైనా, బ్రిటన్, జపాన్ వంటి దేశాలకు చెందిన దిగుమతులపై గరిష్ఠంగా 12.5 శాతం పన్ను భారం వేయగా.. చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో వెనుకబడిన భారత్, శ్రీలంక, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి దేశాల ఉత్పత్తులపై 10 శాతం పన్ను నిర్ణయించారు. నిజానికి భారత్‌పై కూడా 12.5 శాతం పెనాల్టీ టారిఫ్ విధిస్తారని ప్రచారం జరిగినప్పటికీ, ఇటీవలి కాలంలో భారత్ చేపట్టిన నియంత్రణ చర్యలను గుర్తించిన అమెరికా వాణిజ్య ప్రతినిధి శ్రేణి.. భారత్‌పై సుంకాన్ని 10 శాతానికే పరిమితం చేసింది. అయితే చమురు, గ్యాస్, యూఎస్ఎంసీఏ ఒప్పందం పరిధిలోని నిత్యావసరాలకు ఈ టారిఫింగ్ నుండి మినహాయింపు లభించింది. భవిష్యత్తులో మితిమీరిన తయారీ సబ్సిడీలు ఇచ్చే దేశాలపై మరిన్ని సుంకాలు విధించేందుకు ట్రంప్ బృందం వ్యూహాలు రచిస్తోంది.

## లండన్ లగ్జరీ హోటల్‌లో సౌదీ రాకుమారుడి మృతి.. విచారణలో కీలక విషయాలు

ఢిల్లీ: సౌదీ అరేబియాకు చెందిన 29 ఏళ్ల యువరాజు అబ్దుల్లా బిన్ ఫహాద్ లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో కన్నుమూయడంపై స్పష్టత వచ్చింది. మితిమీరిన మద్యం, మాదకద్రవ్యాల వల్లే ఆయన ప్రమాదవశాత్తు మరణించినట్లు యూకే దర్యాప్తులో తేలింది. ఈ మరణంలో ఎలాంటి కుట్ర కోణం లేదని, ఇది ఆత్మహత్య కూడా కాదని స్థానిక కోర్టు స్పష్టం చేసింది. గతేడాది చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి విచారణలో తాజాగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. 2025 నవంబర్ 25న లండన్‌లోని కెన్సింగ్టన్ ప్రాంతంలో ఉన్న మారియట్ హోటల్ గదిలోని బాత్రూమ్‌లో ప్రిన్స్ అబ్దుల్లా అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. పారామెడికల్ సిబ్బంది ఆయనను పరీక్షించి, అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. ఇన్నర్ వెస్ట్ లండన్ కరోనర్ కోర్టులో జరిగిన విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెల్లడయ్యాయి. టాక్సికాలజీ నివేదిక ప్రకారం, ఆయన రక్తంలో బ్రిటన్ చట్టబద్ధమైన డ్రైవింగ్ పరిమితి కంటే మూడు రెట్లు అధికంగా మద్యం ఉన్నట్లు తేలింది. దీనితో పాటు ఆయన శరీరంలో 'జీహెచ్‌బీ' వంటి పార్టీ డ్రగ్స్, గంజాయి ఆనవాళ్లు, ఆందోళనను తగ్గించే 'జానాక్స్' ఔషధాల మోతాదు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటి మిశ్రమ ప్రభావంతో గుండెపోటు రావడమే మరణానికి కారణమని కోర్టు నిర్ధారించింది. ప్రిన్స్ అబ్దుల్లా కొంతకాలంగా మద్యపానంతో పాటు జానాక్స్ వంటి ఔషధాలకు బానిసయ్యారని, ఇందుకోసం ఆయన చికిత్స కూడా పొందినట్లు విచారణలో వెల్లడైంది. చికిత్సలో భాగంగా 2025 ఆగస్టులో ఆయన 'డిటాక్స్' ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అయితే, ఆయనకు ఆత్మహత్య చేసుకునే ఆలోచనలు లేవని వైద్యులు కోర్టుకు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ఘటనకు ముందు రోజు రాత్రి ఆయన ఒంటరిగానే తన గదికి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. 2025 డిసెంబర్ 2న సౌదీ రాయల్ కోర్టు ఆయన మరణాన్ని అధికారికంగా ప్రకటించగా, రియాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. నెరవేరనున్న ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేరే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న చిరకాల వాంఛను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ప్రణాళిక ప్రకారం అన్నీ జరిగితే, తెలంగాణ ఆవిర్భావ ప్రకటన వెలువడిన డిసెంబరు 9వ తేదీన విలీనంపై తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈలోగా విలీన ప్రక్రియకు సంబంధించిన పూర్తి విధివిధానాలను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. విలీన ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ముందుగా ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నోడల్ అధికారిగా నియమించింది. ఆగస్టు మూడో వారంలో ఈ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో గెలిచిన సంఘాన్ని విలీన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ హామీతో కార్మిక సంఘాలు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, డిపోల వారీగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు వంటి 32 డిమాండ్లను యాజమాన్యం ముందుంచారు. అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు చాలా డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చింది. ఇప్పుడు అత్యంత కీలకమైన విలీనం, ఎన్నికల ప్రక్రియలపై దృష్టి సారించింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం, మొదట ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, గెలిచిన సంఘం అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత విలీనానికి సంబంధించిన ఆర్థిక, పరిపాలన, న్యాయపరమైన అంశాలపై తుది విధివిధానాలను ఖరారు చేస్తారు. డిసెంబరు 9న విలీనంపై అధికారిక ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీ ఉద్యోగుల కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టమవుతోంది.

## వైజాగ్‌లో అదానీ ఎనర్జీకి రూ. 8,500 కోట్ల భారీ ప్రాజెక్ట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చే దిశగా మరో కీలక ముందడుగు పడింది. ప్రముఖ సంస్థ అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) రాష్ట్రంలో రూ. 8,500 కోట్ల విలువైన భారీ ఇంటర్-స్టేట్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టును దక్కించుకుంది. విశాఖపట్నం ప్రాంతంలో ప్రతిపాదిత గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీని ద్వారా సుమారు 4,500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వం నిర్వహించిన టారిఫ్-ఆధారిత పోటీ బిడ్డింగ్ (టీబీసీబీ) విధానంలో అత్యంత పోటీతత్వ ధరను కోట్ చేసి అదానీ ఎనర్జీ ఈ ప్రాజెక్టును కైవసం చేసుకుంది. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాజెక్టును 30 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రాజెక్టును 'వైజాగ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్' అనే ప్రత్యేక సంస్థ (ఎస్‌పీవీ) కింద నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టుపై అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ సీఈఓ కందర్ప్ పటేల్ మాట్లాడుతూ.. "భారతదేశ పారిశ్రామిక ప్రగతికి అవసరమైన ఇంధన మౌలిక సదుపాయాల నిర్మాణంలో వైజాగ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం అభివృద్ధికి మద్దతు ఇవ్వడమే కాకుండా, పెందుర్తి-విశాఖపట్నం ప్రాంతంలో పెరుగుతున్న డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిమాండ్‌కు గ్రిడ్‌ను బలోపేతం చేస్తుంది" అని వివరించారు. ప్రస్తుతం విశాఖపట్నం డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ పెద్ద ఎత్తున ఏఐ, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల అభివృద్ధి, సబ్‌సీ కనెక్టివిటీ, లాజిస్టిక్స్, క్లీన్ ఎనర్జీ వంటివి రానున్నాయి. ఈ నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఈ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది. ఈ ప్రాజెక్ట్‌తో ఏఈఎస్ఎల్ తన నెట్‌వర్క్‌కు అదనంగా 1,582 సర్క్యూట్ కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్లు, 10,500 ఎంవీఏ ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యాన్ని జోడించనుంది. దీంతో కంపెనీ మొత్తం ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ 29,531 సీకేఎంకు, ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం 1,33,675 ఎంవీఏకు చేరుకుంటుంది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ ట్రాన్స్‌మిషన్ కంపెనీగా ఏఈఎస్-ఎల్ కొనసాగుతోంది.

## 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లు.. జనావాసాల పరిధిలోనే ఉండాలి

మొదటి పేజి తరువాయి

ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు. క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయి

హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిరసన చేపట్టింది. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు, యువకులు హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన జన్మదిన వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న నీట్ పేపర్ లీక్‌కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం లేదని, తమకు జరిగిన అన్యాయంపై న్యాయం మాత్రమే కోరుతున్నారని అన్నారు. యువత శక్తిని ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కేటీఆర్ హెచ్చరించారు. "ఇది భయపడే జనరేషన్ కాదు.. పాలకులను భయపెట్టే జనరేషన్" అని వ్యాఖ్యానించారు. యువతతో ఘర్షణ పడిన నేపాల్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు కూలిపోయిన పరిస్థితిని కేంద్రం గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన చరిత్ర తమదేనని, ఇప్పుడు కూడా విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ తాము ధర్నా చేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు యూత్ కాంగ్రెస్‌ను పంపడం ఎందుకని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

హైదరాబాద్: రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా తన పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి చెక్ పెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఆయన, తాను బీఆర్ఎస్‌ను వీడి వేరే పార్టీలోకి వెళుతున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ప్రచారమేనని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నాననే రూమర్లను నిజమని నమ్మి ఒక అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తనను ఎంతగానో కలచివేసిందని మల్లారెడ్డి తెలిపారు. త్వరలోనే ఆ అభిమానిని నేరుగా కలిసి మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ... కేటీఆర్ 125 ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన ప్రధాన లక్ష్యమని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

## విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారు..

ఢిల్లీ: నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై ఆందోళన చేసిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై భద్రతా బలగాలు పెల్లెట్ గన్స్ ఉపయోగించాయని, దీంతో కొందరు తీవ్రంగా గాయపడ్డారని పేర్కొన్నారు. 19 ఏళ్ల విద్యార్థి ఒకరి కంటికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ తెలిపిన వివరాల ప్రకారం.. సాహిల్ అనే 19 ఏళ్ల విద్యార్థి జాతీయ జెండా పట్టుకుని శాంతియుతంగా నిరసనలో పాల్గొన్నాడు. అతనికి పెల్లెట్ తగిలి ఒక కన్ను తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం అతనికి చూపు తిరిగి వస్తుందా లేదా అన్న విషయంపై వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉందని రాహుల్ తెలిపారు. విద్యార్థులు న్యాయం కోరితే వారిపై ఇలాంటి దమనకాండకు పాల్పడటం తీవ్ర ఆందోళనకరమని విమర్శించారు. జులై 20న జరిగిన సీజేపీ 'సంసద్ చలో' నిరసన సందర్భంగా పలువురు విద్యార్థులకు పెల్లెట్ గాయాలు అయ్యాయని కొన్ని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడిన వారి వాంగ్మూలాలు, వైద్య రికార్డులను ఉటంకిస్తూ ఈ ఆరోపణలు వెలువడ్డాయి. అయితే విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు, అధికారిక ఫ్యాక్ట్‌చెక్ విభాగం ఇప్పటికే ఖండించాయి. చిన్న లోహపు గుండ్లు (పెల్లెట్లు) లేదా రబ్బర్ పెల్లెట్లను అధిక వేగంతో పేల్చే ఆయుధాలే పెల్లెట్ గన్స్. గుంపులను చెదరగొట్టడం, అల్లర్లను అదుపు చేయడం వంటి పరిస్థితుల్లో వీటిని 'తక్కువ ప్రాణాంతక' ఆయుధాలుగా భద్రతా బలగాలు ఉపయోగిస్తాయి. అయితే ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావు. పెల్లెట్లు కళ్లకు, ముఖానికి లేదా శరీరంలోని కీలక భాగాలకు తగిలితే శాశ్వత అంధత్వం, తీవ్రమైన గాయాలు, కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. అందుకే పెల్లెట్ గన్స్ వినియోగంపై తరచూ వివాదాలు, మానవ హక్కుల సంస్థల నుంచి విమర్శలు వ్యక్తమవుతుంటాయి.

## విద్యార్థులను దేశ శత్రువుల్లా చూస్తోంది.. కేంద్రంపై సోనియా తీవ్ర విమర్శలు

ఢిల్లీ: నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం దేశ శత్రువుల్లా చూస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోపించారు. విద్యార్థుల ధైర్యానికి ప్రభుత్వం జవాబుదారీతనంతో స్పందించాల్సిందిపోయి, లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగంతో అణచివేస్తోందని విమర్శించారు. 'ది హిందూ'లో శుక్రవారం ప్రచురితమైన తన వ్యాసంలో సోనియా గాంధీ కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. నీట్ పేపర్ లీక్, పరీక్షల వ్యవస్థలో లోపాలు, విద్యా సంస్కరణల కోసం విద్యార్థులు న్యాయమైన డిమాండ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం వారిని దేశ భవిష్యత్తుగా కాకుండా శత్రువులుగా చూస్తోందని విమర్శించారు. జులై 20న ఢిల్లీలో జరిగిన ఘటనలను 'అప్రతిష్ఠకరమైన రోజు' సోనియా అభివర్ణించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలు లాఠీచార్జీలు, టియర్‌గ్యాస్ ప్రయోగించాయని ఆరోపించారు. ఇంటికి వెళ్తున్న విద్యార్థులపై కూడా విచక్షణారహితంగా దాడులు చేశారని, గాయాలతో యువత రక్తమోడిన దృశ్యాలు దేశాన్ని కలచివేశాయని అన్నారు. 2020లో సీఏఏ-ఎన్ఆర్సీ వ్యతిరేక ఆందోళనల సమయంలో విశ్వవిద్యాలయాల్లో జరిగిన పోలీసు చర్యలు, మహిళా రెజ్లర్ల నిరసన సమయంలో జరిగిన ఘటనలను కూడా ఆమె గుర్తు చేశారు. విద్యార్థులపై బలప్రయోగం ఈ ప్రభుత్వానికి కొత్త కాదని వ్యాఖ్యానించారు. విభేదించే ప్రతి స్వరాన్ని దేశద్రోహంగా ముద్ర వేయడం అలవాటుగా మార్చుకుందని ప్రభుత్వాన్ని సోనియా విమర్శించారు. విద్యార్థుల ఉద్యమాన్ని కూడా అదే కోణంలో చూపించే ప్రయత్నం చేస్తోందన్నారు. విమర్శలను కుట్రలుగా చిత్రీకరించకుండా, విద్యార్థులు ఎందుకు రోడ్డెక్కారో ఆత్మపరిశీలన చేసుకోవాలని కేంద్రానికి సూచించారు. విద్యా రంగంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి వెళ్లిందని ఆమె ఆరోపించారు. గత 12 ఏళ్లలో ప్రభుత్వ పాఠశాల విద్యకు కేటాయించే బడ్జెట్ వాటా 50 శాతం, ఉన్నత విద్యకు 33 శాతం తగ్గిందన్నారు. ఈ కాలంలో దాదాపు లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూతపడగా, 43 వేల ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. దీంతో నాణ్యమైన ప్రభుత్వ విద్య సామాన్యులకు అందకుండా పోయిందని అన్నారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను బలోపేతం చేయాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన సిఫార్సులను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పట్టించుకోలేదని సోనియా విమర్శించారు. పేపర్ లీక్‌ల వంటి తీవ్రమైన వైఫల్యాలు జరిగినా ఆయన రాజీనామా చేయకపోవడం ప్రజల్లో మరింత ఆగ్రహం పెంచిందన్నారు. విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా నిలవడం దేశ ప్రజల నైతిక, రాజకీయ, రాజ్యాంగబద్ధ బాధ్యత అని సోనియా గాంధీ పేర్కొన్నారు. వారి భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## పేపర్ లీక్ చేస్తే పదేళ్ల జైలు, రూ.10కోట్ల జరిమానా?

ఢిల్లీ: పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి కేంద్రం కీలక సవరణలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చట్టం కింద ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై శుక్రవారం జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చలు జరిపారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో.. లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసి దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. వచ్చే వారం ఈ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. నీట్ పేపర్ లీక్‌ను వ్యతిరేకిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన ఉద్ధృతమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలకు ఉపక్రమించింది. లీకేజీ ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని స్వయంగా ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు.

## కోర్టు దృశ్యాలను ప్రసారం చేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ: కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో విచ్చలవిడిగా, అసంపూర్తిగా ప్రసారం చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. కోర్టు కార్యకలాపాల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని సీసాలో నుంచి బయటకు వచ్చిన భూతంతో పోల్చిన ధర్మాసనం, సంబంధిత కోర్టుల ముందస్తు అనుమతి లేకుండా వాటిని పోస్ట్ చేయడం, ఎడిట్ చేయడం లేదా రీ-పోస్ట్ చేయడంపై మధ్యంతర స్టే విధిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపింది. సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ లేదా ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్ ముందస్తు అనుమతి లేకుండా విచారణల వీడియోలను ఎక్స్‌ట్రాక్ట్ చేయడం, మార్పులు చేయడం, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం లేదా వాటి ద్వారా ఆదాయం పొందడం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేసింది. అయితే ఈ ఉత్తర్వులు సాధారణ వార్తా కవరేజ్ లేదా జర్నలిజం రిపోర్టింగ్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపవని, ఇవి భావవ్యక్తీకరణ స్వేచ్ఛను అడ్డుకునే ఉత్తర్వులు కాదని ధర్మాసనం తెలిపింది. విచారణ క్లిప్‌లు వైరల్ కావడంపై వివరణ ఇవ్వాలని మెటా, ఎక్స్ సహా పలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి మాట్లాడుతూ... కోర్టులు 24 గంటల ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెళ్లు కావు అని స్పష్టం చేశారు. వర్చువల్ లింక్‌లు దుర్వినియోగం కాకుండా పరిమిత యాక్సెస్ మాత్రమే ఉండాలని అభిప్రాయపడ్డారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ... ఏఐ టూల్స్ ఉపయోగించి న్యాయమూర్తులు లేదా లాయర్ల మాటలను మార్చి మార్ఫింగ్ చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థుల మోములో ఆనందం.. 'బొబ్బ' చారిటబుల్ ట్రస్ట్ విద్యా కానుక

కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్'

రూ. 3 లక్షల విలువైన 5000 నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సుల పంపిణీ

చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం

మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి సేవా దృక్పథంపై సర్వత్రా హర్షం



లోకల్ గైడ్ చందానగర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చేపట్టిన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం చందానగర్ డివిజన్‌లో అంబరాన్నంటింది. సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుండే మాజీ కార్పొరేటర్, 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నాయకుడి జన్మదినాన్ని పేదలకు ఉపయోగపడేలా అర్థవంతంగా జరుపుకోవాలన్న సంకల్పంతో.. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ. 3 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భారీ ఎత్తున విద్యా సామగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బొబ్బ నవత రెడ్డి, బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ పట్ల స్థానికంగా విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఐదు పాఠశాలలు.. 600 మంది విద్యార్థులుఈ పంపిణీ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి చందానగర్ డివిజన్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలను ఈ 'గిఫ్ట్ ఏ స్మైల్' కోసం ఎంపిక చేశారు. ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్, వేముకుంట, ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్, వేముకుంట,వేమన వీకర్ సెక్షన్ ఎం.పి.పి స్కూల్, శివాజీ నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఇందిరా నగర్ బస్తీ ఎం.పి.పి స్కూల్, ఈ ఐదు పాఠశాలల్లో చదువుకుంటున్న సుమారు 600 మంది విద్యార్థులకు 5000 కు పైగా నోట్ బుక్స్, 600 పెన్సిల్ బాక్సులను (ఒక్కో బాక్సులో 2 పెన్నులు, ఒక పెన్సిల్, స్కేల్, షార్పనర్, రబ్బర్) ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. నాణ్యమైన విద్యా సామగ్రి ఉచితంగా దక్కడంతో పేద విద్యార్థుల మోహాల్లో చిరునవ్వులు విరబూశాయి.ఆదర్శంగా 'బొబ్బ చారిటబుల్ ట్రస్ట్' సేవలుపేదరికంలో ఉన్న విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు, నగేష్ రెడ్డి, ప్రమోద్, అంజి, శేఖర్, వంశీ రెడ్డి, రామా రావు, అనంత రెడ్డి, శభన, సునీత, శ్రీనులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు అడ్డుకట్ట -- అర్హులైన బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.మహిళల్లో అధికంగా కనిపిస్తున్న క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ మాట్లాడుతూ, కౌమార దశలో, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సురక్షితమైనదని, ప్రభావవంతమైనదని, దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతుల్లో చదువుతున్న అర్హత కలిగిన బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా పొందేలా చూడాలని విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను ఆయన కోరారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో హెచ్‌పీవీ వ్యాక్సిన్‌కు రూ.10,000కు పైగా ఖర్చు అవుతుండగా, ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంచిందని తెలిపారు.అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్మూలనకు ప్రతి కుటుంబం సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ పిలుపునిచ్చారు.

# కారేపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 24 : సింగరేణి మండలం కారేపల్లి టౌన్‌లో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ సేవలు విశేషమని, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంకుడోత్ జగన్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డొంకనా రవీందర్, తాత ఎంకన్న , మాజీ సర్పంచ్‌లు బన్సీలాల్,మోహన్,సమ్మయ్య,గంగారబోయిన సత్యం,స్వామి, యుగంధర్, శ్రీకాంత్,తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు , యువజన నాయకులు ఆదేర్ల నాగి, గంగారబోయిన మురళి,సంపత్,వికాస్, సన్నీ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# రేలకాయలపల్లి ఏకలవ్య మోడల్ పాఠశాల - కళాశాలలాను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ఎంపీడీవో

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - విద్యే భవిష్యత్తు కు బంగారు బాట

సింగరేణి ఎంపీడీవో బానోత్ పద్మ



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 24 : మండలంలోని కాయలపల్లిలో గల ఏకలవ్య మోడల్ పాఠశాల--కళాశాల మండల ఎంపీడీవో బానోత్ పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, వసతి, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు,సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీడీవో వారితో మమేకమై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువే పేదరికాన్ని దూరం చేసే శక్తివంతమైన ఆయుధం అన్నారు.ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో పుస్తక విజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ప్రతి విద్యార్థికి కూడా అవసరం అన్నారు. క్రమశిక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, సమయపాలన విజయానికి పునాదులు. చెడు వ్యసనాలకు, దారి తప్పించే అలవాట్లకు దూరంగా ఉంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని తెలిపారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం,చదువు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడొద్దని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తేజావత్ సునీత,రమేష్, పంచాయతీ కార్యదర్శి,కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అను సుశీల్, ఉపాధ్యాయులు, వార్డెన్ కిలోత్ శ్రీనివాస్, మెస్ ఇంచార్జ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు... కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బెజ్జంకి, జూలై 24( లోకల్ గైడ్): బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని బెజ్జంకి మండలంలో బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు విశేషమని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో బాక్స్ కల్వర్ట్ ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 24:-రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, కొన్ని వీధుల్లో డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైన నిధులను మంజూరు చేయించి అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, డాక్టర్ బి.వి. చారి, కాలనీ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి, సర్వ సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, సంజీవ్, శివశంకర్, ఆర్. గోవింద్, జి. అశోక్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి నరసింహ గౌడ్, విద్యాసాగర్, రామకృష్ణ, వి. శివకుమార్, ఎం. ఐలేష్ యాదవ్, బి. చలపతిరావు, బి. రాములు గౌడ్, ఎం. రమేష్ యాదవ్, రమేష్ శెట్టి, హరీష్, వేణుగోపాల్ రెడ్డి, సోమేష్, రాములు, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు

నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల వేడుకలు

షాద్ నగర్ పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు

కేటీఆర్ పనితీరు నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడిన వై. అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు షాద్ నగర్ పట్టణంలో ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అంజయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు కేకులు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దావఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. దవఖాన ఆవరణలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పదేళ్ళ కేసీఆర్ పాలనలో కేటీఆర్ పాత్ర వెలకట్టలేనిదని, తెలంగాణ రాష్ట్ర యువత కోసం ఆయన కృషి, పనితీరు ప్రతి నాయకుడికి ఆదర్శనీయమని కొనియాడారు. నేటి ఆధునిక సమాజానికి అనుగుణంగా ఆయన ఆలోచించే విధానం మన రాష్ట్ర అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన స్ఫూర్తి, ప్రేరణ నేటి తరం యువతకు ఎన్నో విలువైన అంశాలను వివరిస్తుందని చెప్పారు. కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని, జన్మదిన వేడుకలకు నియోజకవర్గంలోని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే కేటీఆర్ జన్మదిన సందర్భంగా గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. పార్టీ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ లైబ్రరీ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ అసెంబ్లీలో 80% పూర్తయిన "సర్" ప్రక్రియ..

నియోజక వర్గంలో ఇప్పటికే 1 లక్షా 99వేల 311 ఓట్ల మ్యాపింగ్

షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

మండలాల వారీగా ఓటు సంరక్షణకు కాంగ్రెస్ కృషి..

పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి

మండలాల వారీగా ప్రక్రియ గురించి వివరించిన "కాంగ్రెస్ మండలాధ్యక్షులు"



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటు ప్రక్షాళన కార్యక్రమంలో షాద్ నగర్ అసెంబ్లీ వ్యాప్తంగా ఒక్క ఓటు కూడా వృధా కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్ర నేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియను నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా మండల పార్టీల నాయకులు ఈ విషయంలో ఎక్కడా పెడచెవిన పెట్టకుండా పార్టీ అప్పగించిన పనిని గ్రామ గ్రామాన మెజార్టీ వంతున పూర్తి చేస్తున్నారని, బిఎల్ఏలు కూడా చురుకుగా వ్యవహరిస్తున్నారని ఆయన వెల్లడించారు. నియోజక వర్గంలో ఉన్న 150 గ్రామపంచాయతీలు 268 పోలింగ్ బూత్ లలో విజయవంతంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి మండలంలో ప్రతి 10 బూతులకు ఒక సూపర్వైజర్ ను ఏర్పాటు చేయడంతో పాటు మండలాల వారీగా ఇన్చార్జిలను కూడా నియమించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికీ 1, 99,311 ఓట్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 13923 ఓట్లకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలకు తమ ఓట్లు షిఫ్ట్ చేసుకోవడం, రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండడం, ఓటర్ల వివరాలు తెలియకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికి 80 శాతం ప్రక్రియ పూర్తయ్యాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సూచించిన ప్రకారం ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీద ఉందన్నారు. రెండు ఓట్లు ఉన్నవారు ఒకే చోట తమ ఓటును నిర్ణయించుకోవాలని, రెండు చోట్ల ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఒక సంవత్సరం జైలు ఊచలు కూడా లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజమైన ప్రజాస్వామ్యానికి సర్ ప్రక్రియ ఉపయోగపడుతుందని అన్నారు. కానీ కొన్నిచోట్ల కేంద్ర ప్రభుత్వ కుట్రతో మైనారిటీల ఓట్లు, ఎస్సీ ఎస్టీల ఓట్లు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ గల్లంతయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అలాంటి పరిస్థితి లేకుండా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు.

## మున్సిపాలిటీలు, మండలాల వారీగా ఇలా..

షాద్ నగర్ మున్సిపాలిటీని తీసుకుంటే ఇక్కడ 48 బూతులకు సంబంధించి 53,586 ఓట్లు ఉన్నట్లు ఉన్నట్టు కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ తెలిపారు. ఇందులో 31,8 84 ఓట్లు డిజిలటైజేషన్ జరిగినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ సూచనతో ప్రతిరోజు వార్డుల వారీగా అందరినీ అప్రమత్తం చేస్తూ పనులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫరూక్ నగర్ మండలం మండల పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ వివరిస్తూ ఇక్కడ 61 బూతులకు గాను 50వేల 407 ఓట్లు ఉండగా 92 శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. 46,747 ఓట్లు పూర్తికాగా 3,147 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. 15 గ్రామాలలో 100% పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగుడా మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ వివరిస్తూ.. 32 బూత్ లకు గాను 2,564 ఓట్లు ఉండగా ఇందులో 97.15% ఓటర్ మ్యాపింగ్ పూర్తయ్యాయని అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. కేవలం మూడు శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని స్పష్టం చేశారు. కేశంపేట మండల వివరాలను పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ వివరిస్తూ 43 బూతులు ఉండగా ఇక్కడ 95.5% ప్రక్రియ పూర్తయినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు. ఇక్కడ 31, 376 ఓట్లు పూర్తికాగా 800 ఓట్లు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీలో ప్రక్రియ పూర్తయినట్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఇక మండల పరిధిలో 95% ప్రక్రియ పూర్తయిందని మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు. 29 బూత్ లకు గాను 24,426 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 19,313 మందికి సంబంధించి ఓట్ల ప్రక్రియ పూర్తయింది అన్నారు. నందిగామ మండలంలో 28 బూత్ లకు గాను 89% ప్రక్రియ పూర్తయినట్లు మండల అధ్యక్షుడు కుమారస్వామి వెల్లడించారు. చేగూరు గ్రామంలో మొత్తం ఆరు బూతులలో మూడు బూతులు 100% ప్రక్రియ పూర్తయిందని, మొదట్లో కూడా ప్రాంతంలో 83% పూర్తి చేసినట్లు తెలిపారు. కొందుర్గు మండలంలో 23,432 ఓట్లకు గాను 21, 222 ఓట్ల ప్రక్రియ పూర్తయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కె.పురుషోత్తం రెడ్డి తెలిపారు.1760 ఓట్లు మాత్రమే ఇక్కడ పెండింగ్ లో ఉన్నాయన్నారు. 98. 15% ఓట్ల ప్రక్రియ ఇక్కడ పూర్తయిందని స్పష్టం చేశారు. పత్రికా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నర్సప్పగూడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# రైతు చెమటకు గౌరవంగా.. పొలంలో కేటీఆర్ జన్మదిన సంబరాలు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ భీశ్వ మాధవి -- రామకృష్ణ దంపతుల వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్



నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రైతును గౌరవించే భావనతో వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్ యుఐ, బీసీ జనసేన విద్యార్థి విభాగం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఆకాష్ నాయక్ , ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్,ఎన్ ఎస్ యు ఐ , బిలాల్ , బీసీ జనసేన విద్యార్థి విభాగం అఖిల్ ,పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించడం విద్యార్థుల ఆందోళనకు లభించిన మద్దతుకు నిదర్శనమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధంగా పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం బాధాకరమని విమర్శించారు.విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్,శివ రాంచరణ్, రోహిత్ సృజన్ ,వంశీ ,రహన్ ,ప్రవీణ్ వికాస్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన్ హర్షిత్, గణేష్, పవన్, సాయి చవాన్, మరియు విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన జర్నలిస్టు బొమ్మరబోయిన వెంకన్న మాతృమూర్తి మృతి.

టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్ పరామర్శ, సంతాపం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొమ్మరబోయిన వెంకన్న మాతృమూర్తి పరమపదించారని తెలియజేయడానికి చింతిస్తున్నాం. ఆమె మరణం పట్ల టియుడబ్ల్యుజే నల్లగొండ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, జర్నలిస్టు మిత్రులు వెంకన్న, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్, వంశీ సంతాపం తెలిపి పార్థివ దేహం వద్ద నివాళు లర్పించారు. అనంతరం బొమ్మర బోయ వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

## ఆపదలో ఆపన్న హస్తం..

కె టి ఆర్ పుట్టిన రోజు సందర్భంగా బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి..



వాజేడు, లోకల్ గైడ్ :- వాజేడు మండలం లోని ధర్మవరం గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతూ నడవలేని స్థితి లో ఉన్న గార సర్వేశ్వర్ రావు కు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ పుట్టిన రోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గార తిరుపతి అధ్యక్షతన బియ్యం నిత్యవసర సరుకులు పంపిణి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో బొల్లె శేషుకుమార్, గార రవికుమార్, గార నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది..

## వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు పంట సాగు చేయాలి.

--- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 24: వ్యవసాయ రంగంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. శు క్రవారం పానగల్ మండలంలోని రాయిన్‌పల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ వాతావరణ సహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అలాగే, భూమి ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మట్టి నమూనాలను క్రమం తప్పకుండా పరీక్షించి, భూసార పరీక్షల నివేదికల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. భూసారాన్ని కాపాడడం ద్వారా దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయం స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పీడీ డీఆర్డీ ఓ ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మండలం, రూరల్ ప్రాంతాల లబ్ధిదారులకు సిఎంర్ఫ్ , కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి :లోకల్ గైడ్ : సత్తుపల్లి మండలం సత్తుపల్లి రూరల్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సిఎం రిలీఫ్ ఫండ్) మరియు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎం రిలీఫ్ ఫండ్ కింద 37 మంది లబ్ధిదారులకు రూ.16,18,900 విలువైన చెక్కులను, కళ్యాణ లక్ష్మి పథకం కింద 71 మంది లబ్ధిదారులకు రూ.71,08,236 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత అందుతోందని, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం కమల్ పాషా గారు, వైస్ చైర్మన్ బొంతు సుమలత , చైర్మన్ దోమ ఆనంద్ బాబు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చేన్నారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యాకర్తలు మరియు అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాలుగోన్నారు.

## నీట్ పేపర్ లీక్‌పై నిరసన.. కేంద్ర విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయాలని తాటి డిమాండ్

### ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో ఆందోళన



అన్నపురెడ్డిపల్లి, జూలై 24: అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ ఘటనలను నిరసిస్తూ, అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు గారు పాల్గొని మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్ ఘటనలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని అన్నారు. పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీక్‌లు, పరీక్షల నిర్వహణలో లోపాల కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు.నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పేపర్ లీక్ ఘటనలపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ గారు, దీ=ా నాయకులు వేముల హరీష్ గారు , మామిళ్లపల్లి లక్ష్మణరావు గారు , సన్నేపల్లి సుధాకర్ గారు,అయిలూరి కృష్ణా రెడ్డి గారు, కారం శివ గారు, తేజావత్ శివ గారు , భూపతి నరసింహారావు గారు , చెరుకూరి ప్రసాద్ గారు , అచ్చున రామకృష్ణ గారు , వద్ది వెంకటేష్ గారు , జూపల్లి కిరణ్ గారు , నున్నా గోపాలరావు గారు, తేజావత్ వస్రం గారు, వీరబోయిన సీతారాం గారు, చెన్నుబోయిన సత్యం గారు, అన్నపరెడ్డి సుబ్బారావు గారు, ఇనప్పనూరి రాంబాబు గారు, చల్లా రమేష్ గారు,సంతోష్ గారు , మహంకాళి తిరుపతయ్య గారు, బేతి శివ గారు , ా్ఖ సుభాని గారు, మహమ్మద్ అలీ గారు, అగ్గి కార్తీక్ గారు, ఇస్లావత్ లక్ష్మీ గారు, తొల్లెం మల్లేష్ గారు ,తిరుపతిరావు గారు, ఇటుకల హరి గారు , సత్యం గారు , బుడెన్ గారు ,తాటి సూర్యం, శనగరపు వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు,గాలం బాలాజీ,కలంగి లక్ష్మణరావు, సవలం వెంకటేశ్వర్లు,నరేష్, ఈసం అంజి, గడ్డం గోపి, మెచ్చు గోపాల్, ఇటుకల సత్యం, మడి సూర్యం, లకావత్ సత్య, ముత్యాల రాము, పర్స నాగేశ్వరావు, దారావత్ శంకర్, బొప్పి ముత్తు, గుణగంటి శ్యామ్,ఇనుపనూరి సంతోష్,కారం రమేష్, కొర్స నాగరాజు, మడకం సంపత్ కుమార్, బాబురావు, బలరామ్, శివాజీ, గౌర వెంకటేష్, సవలం ప్రకాష్, చెన్నారావు, సర్వేషరావు, గౌర. వెంకన్న,కారం రాజులు, నర్సింగ్ సుధాకర్, కాసాని శ్రీను, ఉసెన్, నరసింహరావు,సున్నం వెంకట్, యుకె.విజయ్,వాడే వెంకటేష్, తాటికొండ బ్రహ్మశీ, బత్తుల రామస్వామి,చిన్నం నాగేష్, బోలె నరసింహారావు,అచ్చున కృష్ణ, సుందరం,రమేష్,రామకృష్ణ వందలాదిగా పార్టీ శ్రేణులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలి.

- బుర్ర ఉపేంద్ర సాహు, - బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు.



ఖమ్మం :లోకల్ గైడ్ :నీట్ పరీక్ష పత్రాల లికేజికీ నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు డిమాండ్ చేశారు. ఢిల్లీ లో విద్యార్థుల పై పోలీసుల లాఠి ఛార్జ్ నీ వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అనేకమంది విద్యార్డులు మళ్ళీ సీటు రాదేమోననే భయం తో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు. తక్షణమే విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. దేశంలో ఏ పోటీ పరీక్షలు జరిగినా, ఉద్యోగ అర్హత పరీక్షలు జరిగినా ఆ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని, బజార్లో, జిరాక్స్ సెంటర్ లలో పరీక్ష పత్రాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ విధంగా పరీక్ష పత్రాలు అమ్ముకోవడం వలన కష్ట పడి చదివిన పేద విద్యార్థులు చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలను బలితీసుకుంటున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఢిల్లీ లో లక్షలాది మంది విద్యార్థులు తమకి న్యాయం చేయాలని, విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన తెలుపుతుంటే ఢిల్లీ పోలీసులు మరియు పోలీసుల ముసుగులో ఉన్న ఆర్. ఎస్. ఎస్. గుండాలు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడం దారుణం అన్నారు. పోలీసులు జరిపిన దాడిలో ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడి మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. ఓ పక్క విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రధాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని, విద్యాశాఖా మంత్రి ఇద్దరూ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. సుప్రీం కోర్ట్ ఈ వ్యవహారాన్ని సుమొటో గా తీసుకొని విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కర్రి కృష్ణ, పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పల్లెపోగు విజయ్ కుమార్, జిల్లా నాయకులు మిరియాల నాగరాజు, బి. ఉపేందర్, దారెల్లి రమేష్, కారుమంచి నాగరాజు, రావురి రమేష్, వెన్నబోయిన రమేష్, నల్లగట్టు సతీష్, కొమ్ము పూలే, మంద అర్జున్, ఈదర చంటిబాబు, రాజారత్నం, దాసరి రాజశేఖర్, బంక వీరభద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.జై భీములతో... బుర్ర ఉపేంద్ర సాహు, బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం

## ఘనంగా కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం కార్పొరేషన్ గౌరవనీయులు మాజీ మంత్రివర్యులబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో మాజీ డిసిసిబి చైర్మన్ పురాకుల నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచేంద్ర రెడ్డి మాజీ సుడా చైర్మన్ బస్సు విజయకుమార్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్ణాటక కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ మరియు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఖమ్మం మమత హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది అదేవిధంగా 15వ డివిజన్ పుట్టకోట ప్రైమరీ స్కూల్ నందు యూత్ నాయకుడు గాదె అనిల్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు 200 స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. 53వ డివిజన్ గాయత్రి మానసిక వికలాంగుల సదన్ నందు కేక్ కట్ చేసి పిల్లలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూఈ రోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి జన్మదినం సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది.కేటీఆర్ గారు రాజకీయాలను కేవలం అధికారానికి పరిమితం చేయకుండా, ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న నాయకుడు. యువతకు అవకాశాలు కల్పించడం, పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, సమాచార సాంకేతిక రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారు.తెలంగాణ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే నాయకత్వం కేటీఆర్ గారిది.అందుకే ఆయన జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, మొక్కల నాటడం, రోగులకు అవసరమైన సేవలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం మా పార్టీ సంప్రదాయం.కేటీఆర్ గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నాగండ్ల కోటి కూరాకుల బాలరాజు శీలంశెట్టి వీరభద్రం బిక్కసాని ప్రశాంత లక్ష్మి మచ్చ నరేందర్ ఊట్కూరి రవికాంత్ బొమ్మెర రామ్మూర్తి మహమ్మద్ తాజుద్దీన్ దేవ భక్తిని కిషోర్ మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు బోజెడ్ల రామ్మోహన్ మాటేటి కిరణ్ షకీన పాషా సత్తార్మియా తొట్టి కొమురయ్య గొల్లపూడి రాంప్రసాద్ వాంకుడోత్ సురేష్ హెచ్చు ప్రసాద్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

మాదారం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు కృషి: సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్,జూలై 24:ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ తెలిపారు.శుక్రవారం సింగరేణి మండల ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించి తాగునీటి వనరులు, పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా అందిస్తున్న తాగునీటి సేవలను స్వయంగా పరిశీలించిన ఎంపీఓ, గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ, గ్రామంలో పాత బోర్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు, మంచి నీరు లభించే ప్రాంతాల్లో కొత్త నీటి వనరులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ నాయకులు అజ్మీరా నరేష్, గుర్రం నరసయ్య, కసాని లక్ష్మీనారాయణ, పంప్ ఆపరేటర్, మల్టీపర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా కోరితే లాఠీచార్జీనా..?

పీ వై ఎల్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం - భూక్యా శివ నాయక్

నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 24 : నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఖమ్మం జిల్లాలోని అన్ని పాఠశాల కళాశాలను బందు నిర్వహించడం జరిగింది . రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. పీవైఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు శివా నాయక్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి పోలీసు బలగాలతో అణచివేతకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యాంగాన్ని చేతబట్టి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటంతో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతపై లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య దేశానికి తగిన చర్య కాదని అన్నారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలతో సమాధానం చెప్పాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటన దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని, అలాంటి తీవ్రమైన వ్యవహారంలో బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు. నైతిక బాధ్యతను స్వీకరించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శివ ఆరోపించారు. ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థలపై చూపుతున్న శ్రద్ధను విద్యార్థులు, యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై చూపడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాసే విధంగా వ్యవహరించడం అత్యంత ప్రమాదకర ధోరణి అని పేర్కొన్నారు. ప్రజల గొంతును అణచివేయడానికి పోలీసు బలాన్ని ఉపయోగించడం సరైన విధానం కాదని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే గతంలో రైతాంగం సాగించిన చారిత్రాత్మక ఉద్యమాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతను సమీకరించి భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు , విద్యార్థులు, నెహ్రూ , గౌతమ్ , నవీన్ , వినయ్ , పద్మ , సుజాత , తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం "తెలంగాణ భవన్"లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్. ఖమ్మంప్రజా నాయకుడు కేటీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించిన పార్టీ శ్రేణులుభారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమ నిలయం, యువతకు మార్గదర్శి, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్ లో అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీశ్రీ తాతా మధుసూదన్ నాయకత్వంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ భవన్‌లో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తల ముక్తకంఠంతో చేసిన లాంగ్ లివ్ కేటీఆర్ జై కేటీఆర్ -- జై తెలంగాణ"జై బీఆర్ఎస్"నినాదాలతో తెలంగాణ భవన్ ప్రాంగణం హోరెత్తింది.ఈ వేడుకల సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, పార్టీ ముఖ్య నాయకులు బెల్లం వేణు, శ్రీ ఉప్పల వెంకటరమణ మరియు తదితరులు మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వ పటిమను, దూరదృష్టిని కొనియాడారు: లి"తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చడంలో, ఐటీ మరియు పారిశ్రామిక రంగాలలో రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టడంలో కేటీఆర్ గారి పాత్ర చిరస్మరణీయం. స్వయం సమృద్ధి కలిగిన నాయకుడిగా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన చూపిన చొరవ అసామాన్యం. తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు నిరంతరం ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేటీఆర్ గారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత కాలం సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాంఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, నాయకులు ముత్యాల సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఉన్నం వీరేందర్, రావూరి శ్రీనివాసరావు, బిచ్చాల తిరుమలరావు, ముత్యాల వెంకటప్పారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, గుడా సంజీవరెడ్డి, రమాదేవి, దరిపెల్లి వీరబాబు, కృష్ణ ప్రసాద్ (కే పి), బోడ మంచా నాయక్, చందు షేక్, రామ్మూర్తి , కొండల్ రావు, కోటేష్ యాదవ్, మట్టా వేంకటేశ్వరరావు, చీకటి రాంబాబు, బెల్లంకొండ గోపి, షారుఖ్ అర్షత్ మరియు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎర్రవరం అంజిరెడ్డి నియామకం ....

అధిష్టానానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కు ప్రతాపన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు.



లోకల్ గైడ్ 24 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని ఉత్తరాసి పల్లి గ్రామానికి చెందిన ఎర్రవరం అంజిరెడ్డి నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గా నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ అన్న చేతుల మీదుగా. నియామక పత్రం అందుకున్నారు ఎర్రవరం అంజిరెడ్డి గ్రామీణ ప్రాంతం వ్యవసాయ. కుటుంబంలో జన్మించిన ఆయన తన. చిన్న తనం నుండే అనగా తన విద్యాభ్యాసం చేసే రోజులలో నుండి విద్యార్థి సంఘం నాయకుడుగా విద్యార్థుల సమస్యలపై. రాజీలేని పోరాటం చేశారు ఆయన. మొదట గ్రామస్థాయిలో వార్డ్ సభ్యులుగా. రాజకీయ అరంగేట్రం చేశారు తదనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఏం ఎస్ యూ ఐ యూత్ కాంగ్రెస్ లాంటి వివిధ పదవుల్లో పార్టీకి. ఎనలేని సేవలు చేశారు అనంతరం మండల ప్రాదేశిక ఎన్నికల్లో ఉత్తరాసిపల్లి యం.పి టి సి గా కాంగ్రెస్ పార్టీ కి గుర్తింపు గల నాయకుడిగా పనిచేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించినందుకు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజాది నేత ఎమ్మెల్యే శంకరన్న కు ఏ ఐ సి సి జనరల్ సెక్రటరీ చల్ల వంశీచంద్ రెడ్డి రంగారెడ్డి జిలా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాజీ జెటీపీటీసీ సభ్యులు మామిడి శామ్ సుందర్ రెడ్డి మరియు వివిధ మండలాల మండల అధ్యక్షులకు స్థానిక నాయకులకు పార్టీ సైనికులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి ఫరూఖ్ నగర్ నగర్ మండలం అధ్యక్షులు రాయికల్. శ్రీనివాస్ జిల్లేడు చౌదరి గూడెం మండల అద్యక్షులు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేకే కృష్ణ. గుట్ట రాజుమన్నే అశోక్ పొట్ట శివ ఏ. శ్రీనివాసు కాగిడల్లా మహేందర్ ప్రసాద్ పాల్గొనారు ..

# విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోంది పరీక్షల నిర్వహణ చేతగాని ప్రధాని మోడీ రాజీనామా చేయాలి

తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకుల డిమాండ్

నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా

ఉస్మానియా యూనివర్సిటీలో సంఘీభావ ర్యాలీ



హైదరాబాద్:కేంద్రంలోని మోడీ సర్కార్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు మండిపడ్డారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు, బొడ్డుపల్లి లింగం, అశోక్ యాదవ్ ల ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్తూ ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి తొలగించి పేపర్ లీకేజీ కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రక్షణ సేన తరపున ప్రభుత్వం పై యుద్ధం చేస్తామని హెచ్చరించారు.

### విద్యార్థుల జీవితాలతో చెలగాటం-కందుల మధు

మోడీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు కందుల మధు మండిపడ్డారు. సంఘటనకు బాధ్యత గా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ చేతకాని కేంద్రం వైఖరి కారణంగా...విద్యార్థులు చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన విద్యార్థులపై మావోయిస్టులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడి గుడి లో చోరీ జరిగిన, ప్రశ్నాపత్రాలు లీకైన మోడీ పట్టించుకోవటం లేదన్నారు. చేతకాని ఈ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని కందుల మధు డిమాండ్ చేశారు.

### విద్యార్థులకు న్యాయం చేయకపోతే యుద్ధం తప్పదు- బొడ్డుపల్లి లింగం

దేశం లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలకు మోడీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా మారిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు బొడ్డుపల్లి లింగం విమర్శించారు. 2024 లో కూడా ఎన్టీఏ, యూజీసీ లు నిర్వహించిన పరీక్షలు లీకయ్యాయని గుర్తు చేశారు. పేపర్లు లీక్ చేస్తూ విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా విద్యార్థులు ధర్నా చేస్తుంటే వాళ్లను ఇష్టానుసారంగా కొడతారా అంటూ ప్రశ్నించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను బర్త్ రఫ్ చేసి.. భవిష్యత్ లో జరిగే పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు కేంద్రం భరోసా కల్పించాల్సిన అవసరముందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం పై యుద్ధం తప్పదని బొడ్డుపల్లి లింగం హెచ్చరించారు.

### బాధ్యత విస్మరించిన కేంద్రం- అశోక్ యాదవ్

పరీక్షల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతను విస్మరించిందని తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం నాయకులు అశోక్ యాదవ్ అన్నారు. మోడీ ప్రభుత్వ ఘనకార్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా 21 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తప్పిదాలను ప్రశ్నిస్తే...ప్రశ్నించిన వాళ్లను కట్టడి చేస్తున్నారని విమర్శించారు. జరిగిన తప్పిదాలకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని కోరారు. ర్యాలీలో గుమ్మడి క్రాంతి, సీహెచ్ భగత్ యాదవ్, కొప్పుల అర్జున్ , రాజ్ కుమార్ , కశ్యప్ యాదవ్, సాయి నేత, అకిల్ రెడ్డి, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న "ఛలో పార్లమెంట్"

-జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

-పోస్టర్ ఆవిష్కరించిన

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ




లోకల్ గైడ్. ఖమ్మంజిల్లా అధ్యక్ష కార్యదర్శులులినానబాల రామకృష్ణఅర్వపల్లి నగేష్ఖమ్మంకేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా నాయకులు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మం లోగల ప్రెస్ క్లబ్ లోవాల్ పోస్టర్ ఆవిష్కరణ ఫెడరేషన్ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ,ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్దత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ, దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్" ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్ధిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని, అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, సామ్రాట్ గుప్తా, కిరణ్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష అమరబోయిన ఉపేందర్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, కార్యదర్శి కప్పల మధు గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, గుజ్జు గోపాలకృష్ణ, యాంకర్ కీర్తి, దుబ్బాక శ్రీను, ఎలిసేట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీక్‌లపై ప్రశ్నిస్తే ఉరేనా?.. విద్యార్థుల అణచివేతను ప్రతిబింబిస్తూ పీడీఎస్‌యూ




లోకల్ గాడు. కల్లూరు. ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం: పీడీఎస్‌యూనీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతుకలను అణచివేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఉక్కుపాదంతో తొక్కుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పీడీఎస్‌యూ ఖమ్మ జిల్లా సహాయకార్యదర్శి దేశ ప్రజలకు పిలుపునిచ్చింది.నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం పైన వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గవర్నమెంట్ కాలేజీ నుండి రింగ్ వరకు నిరసన తెలుపుతూ పీడీఎస్‌యూ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తూ లి"ప్రశ్నించే గొంతుకలను ఉరివేస్తున్న బీజేపీ ప్రభుత్వం"లి అనే సందేశంతో, నీట్ పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ఉరిలో వేలాడుతున్నట్లుగా, అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్న దృశ్యాలను ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ద్వారా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కళ్లకు విద్యార్థుల ఆవేదన కనిపించేలా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి శశికిరణ్ మాట్లాడుతూబీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నీట్ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీలు మూడుసార్లు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.ఈ ఘటనలకు బాధ్యులైన వారిలో బీజేపీతో సంబంధాలున్న వ్యక్తులు ఉన్నారనే ఆరోపణలు వచ్చినప్పటికీ, వారిని కాపాడేందుకే కేంద్ర ప్రభుత్వం అసలు దోషులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందుకే లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు విద్యార్థులపై లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడులు చేస్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా, శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులను కొందరు బీజేపీ మద్దతుదారులు సామాజిక మాధ్యమాల్లో దేశద్రోహులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది విద్యార్థి ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నమని విమర్శించారు. దేశ భవిష్యత్తు కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై నిర్బంధం ప్రయోగించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ చైనా బిస్కెట్లు "దేశద్రోహులుఅంటూ ముద్ర వేయడం వల్ల వాస్తవాలు మారవని నాయకులు పేర్కొన్నారు. బీజేపీ పార్టీ అంధభక్తులు విమర్శలను వినకుండా ప్రతి ప్రశ్నను దేశద్రోహంగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.దేశభక్తి అంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం కాదని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని బాధ్యతాయుతంగా నిలదీయడమే నిజమైన దేశభక్తి అని వారు పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వంటి ఘటనల్లో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్నప్పుడు, బాధ్యులు ఎవరు? ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏమి చేసింది? భద్రతా వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని "చైనా బిస్కెట్లు", "దేశద్రోహులు" అంటూ ముద్ర వేయడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత దూషణలు చేయడం వాదనలో బలహీనతను మాత్రమే సూచిస్తుందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నాపత్రాల లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ దాడుల కారణంగా మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని, తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్, టియర్ గ్యాస్ దాడులకు ఆదేశాలు ఇచ్చిన, అమలు చేసిన పోలీసు మరియు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కుల కోసం ప్రశ్నించిన విద్యార్థులు, విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతుకలను అణచివేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు కల్లూరు మండల నాయకులు రియాజ్, సంధ్య, మహేష్ సాయి చరణ్, ఉదయ్, అనంద్, జోషి,తదితరులు పాల్గొన్నారు.విప్లవాభివందనాలతో,పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి శశి కిరణ్

# నేడు అరుణోదయ నాగన్న సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ





ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : **లోకల్ గైడ్,** జూలై 24 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలని కోరుతూ కారేపల్లి మండలం మాదారం, పేరుపల్లి గ్రామాల్లో గురువారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై. ప్రకాష్ మాట్లాడుతూ, ఉద్యమమే ఊపిరిగా గత ఐదు దశాబ్దాలుగా శ్రమజీవులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను పోరాటాల వైపు నడిపించిన గొప్ప ప్రజా కళాకారుడు, నిస్వార్థ జీవి, నిజమైన కమ్యూనిస్టు కామ్రేడ్ అరుణోదయ నాగన్న అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన దిశగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభకు కవులు, కళాకారులు, గాయకులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, వై. జానకి, కావేటి నాగేశ్వరరావు, గడ్డం వెంకన్న, నరేష్, సతీష్, నరసింహారావు, అలెం, గురవయ్య, సుగుణ, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.

బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. అలాగే, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని బీఎస్పీ తీవ్రంగా ఖండించింది. పజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన తెలపడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును అణచివేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఈ నేపథ్యంలోబహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ వట్టేపాక యాదగిరి,మామిడి స్టాలిన్, కత్తుల కాన్షిరామ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ రవి శంకర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజక వర్గ నాయకులు మర్రి శోభా,పట్టాల దినేష్,మధు యాదవ్, సుభాష్ చంద్రబోస్,గ్యార శేఖర్ నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి . ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి.

లైన్‌వాడ యూపీహెచ్‌సీలో సీపీఎం సర్వే.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో ఖాళీగా ఉన్న డాక్టర్, కమ్యూనిటీ ఆర్గనైజర్, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ తదితర పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లైన్‌వాడ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) ద్వారా నిర్వహిస్తున్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. ఇద్దరు డాక్టర్లు ఉండాల్సిన ఆసుపత్రిలో ఒక్క శాశ్వత డాక్టర్ కూడా లేకపోవడంతో, తాత్కాలిక డిప్యూటేషన్‌పై వచ్చిన డాక్టర్‌తోనే సేవలు కొనసాగుతున్నాయని, దీనివల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని తెలిపారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు కూడా ఖాళీగా ఉందన్నారు. అలాగే ఏఎన్ఎం, కమ్యూనిటీ ఆర్గనైజర్ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆరోగ్య సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ సుమారు 120 మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, వారికి కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. నీటి సమస్య కారణంగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండి, ఆసుపత్రికి వచ్చిన వారే అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది యూనిఫాం మార్చుకునేందుకు డ్రెస్సింగ్ రూమ్ లేదని, నెలవారీ సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు మీటింగ్ హాల్, భోజనశాల, విశ్రాంతి గదులు వంటి కనీస మౌలిక వసతులు కూడా లేవని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిబ్బంది సమర్థవంతంగా ఎలా పనిచేయగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, మీటింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం విద్య, వైద్య రంగాలపై నిర్వహిస్తున్న సర్వేలో వెలుగులోకి వస్తున్న సమస్యల ఆధారంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, దండంపల్లి సరోజ, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, కన్నెకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ మండలం దత్తప్ప గూడెం గ్రామంలోని మాజీ ఎంపీటీసీ వెలుగు యాదయ్య పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల మృతి.

కుటుంబ సభ్యులను పరామర్శించి సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ ఎలుగు యాదయ్య – – పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో, శనివారం వారి కుటుంబ సభ్యులను కలిసి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరమశించారు . ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే మనోబలం కలగాలని ఆకాంక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీ , ప్రభుత్వం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా కల్పించారు.

# సర్ కు మరో పది రోజులు గడువు ఉన్నందున ఇంకా దరఖాస్తులు ఇవ్వని ఓటర్లు వెంటనే బిఎల్ఓ లను సంప్రదించి దరఖాస్తులు ఇవ్వాలి.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కు మరో 10 రోజుల గడువు ఉన్నందున ఇంకా దరఖాస్తులు ఇవ్వని ఓటర్లు వెంటనే బీ ఎల్ వో లను సంప్రదించి దరఖాస్తులు ఇవ్వాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. ఓటు హక్కు ఉన్న వాళ్లందరూ సర్ లో భాగస్వాములు కావాలని సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా( సర్ )పై ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందనీ చెప్పారు. 2002లో చేపట్టిన తరువాత మళ్ళీ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ఇప్పుడు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం అని చెప్పారు. ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు అని ఎన్నికలు అంటే ఓటర్లు తప్పనిసరి అని తెలిపారు. అందుకే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు బీ ఎల్ వో లు ఇచ్చిన దరఖాస్తులు పూరించి ఇవ్వాలని సూచించారు. చదువుకున్నవాళ్లు ఆన్లైన్ లోనూ సార్ కాస్ దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టినందున ఓటర్లుగా మన బాధ్యత నెరవేర్చాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తారని వివరించారు. రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం నేరం అని తెలిపారు. సర్ ద్వారా డబుల్ ఓట్లు లేకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన ప్రయత్నం చేస్తున్నదని, ఓటర్లుగా మన బాధ్యత మనం నిర్వహించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు, బీ ఎల్ వో లను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గం సమాచార హక్కు పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ గా కాసుల అజయ్ కుమార్ ను నియమించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కాన్తయ్యా అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో నల్గొండ సుధాకర్, రాంబాబు, వెంకయ్య, పిట్టల శంకర్, మేకల శివ, కృష్ణ, సతీష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ శవయాత్ర,దిష్టిబొమ్మ దగ్ధం

నారాయణపేట జూలై 24:విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడు తూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ జాబ్ కేలండర్ ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ. 11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు దిల్సుఖ్ నగర్, అశోక్ నగర్ లో నిరుద్యోగు లు వేలాది సంఖ్యలో ధర్నా లు చేస్తా ఉంటే రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర పోతావున్నా డనీ విమర్శించారు. ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నారాయ ణపేట జిల్లా విద్యాసంస్థలో మౌలిక వసతుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించా రు. విద్యా రంగ సమస్య లను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమా లను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, కళాశా ల అధ్యక్షులు రోహిత్, తరుణ్ రవి,మేఘన, అక్షర కళాశాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి...బిజెపి లడాయి...ఫాస్టర్ విడుదల



నారాయణపేట జూలై 24: రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రం లో శుక్రవారం బి జె వి ఎం ఆధ్వర్యంలో ఫీజుల బకాయి...బిజెపి లడాయి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి జె వి ఎం జిల్లా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ రాష్ట్రం లో 15,000 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయి లు విడుదల చేసే వరకు రోజు వారిగా ఉద్యమిస్తా మని తెలిపారు. ఉద్య మంలో భాగంగా రేపటి నుండి కళాశాలకు వెళ్లి ప్రతి విద్యార్థిని కలిసి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా సంత కాలు సేకరిస్తామని తెలిపా రు, అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలు,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో. పట్టణ అధ్యక్షుడు జాజా పూర్ మణిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివా స్,మోహన్, కోశాధికారి మణి,చేతన్,డి. మణి , నవీన్ చామకూర,గోకుల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మన ఇల్లు - మన ఆరోగ్యం కార్యక్రమాన్ని అధికారులం దరూ విధిగా పాటించాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 24: "మన ఇల్లు – మన ఆరోగ్యం" కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారు లందరూ తమ నివాసాల్లో దోమల వ్యాప్తికి అవకాశం లేకుండా పరిశుభ్రత చర్య లు తప్పనిసరిగా చేపట్టా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పూల కుండీలు, నీటి తొట్టిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వా అభివృద్ధి చెంది, దోమల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం జిల్లా అధికా రులందరూ తమ తమ నివాసాల్లో "మన ఇల్లు – మన ఆరోగ్యం" కార్య క్రమాన్ని విధిగా నిర్వహిం చి, నీరు నిల్వ ఉండే ప్రదే శాలను పరిశుభ్రం చేయా లని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచా రం చేసి, ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పిలుపు నిచ్చారు.

# టి ఆర్ ఎస్ లో చేరిన సీనియర్ నాయకుడు




నారాయణపేట జూలై 24: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం విట్ల పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బండగొండ ఆశప్ప శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేరినారు. ఈ సందర్భంగా ఆశప్పను టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ పార్టీ లోకి సాధారంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతా పార్టీ విస్తరణ కు కృషి చేయాల నీ, విట్లపూర్ గ్రామ అభివృ ద్ధి కి కృషి చెయ్యాలనీ సూచించారు, ఈ కార్యక్ర మంలో దామరగిద్ద మండ ల పార్టీ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ గౌడ్,విట్లపూర్ గ్రామ టి ఆర్ ఎస్ నాయకు లు గుట్టల భీంశప్ప, గట్టల నర్సింహ, ఇడిగి జగదీష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు

మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం.

పంచాయితీ

రికార్డులు పరిశీలించిన కలెక్టర్




నారాయణపేట జూలై 24:నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంది పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించ కపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశా లను ఆకస్మికంగా సందర్శిం చిన కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తిం చారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలే దని నిర్వాహకులను ప్రశ్నిం చారు. విద్యార్థులకు అందిం చే ఆహారంలో కూడా నిర్ల క్ష్యం ప్రదర్శించడం ఏమా త్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయున్నీ ఆదేశించారు. అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపా ధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో , కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామా ర్థ్యాన్ని గుర్తించి అభినందిం చారు.

## ఫ్రైడే డ్రై డేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశా లను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్ర మాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమ య్యే అవకాశం ఉంటుం దని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువ కాలం నీటిని నిల్వ ఉంచ కుండా జాగ్రత్తలు తీసుకో వాలని గ్రామస్తులకు సూచించారు.

## పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన

మందిపల్లి గ్రామ పంచా యతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యా లయ రికార్డులు, జనన--మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగు తున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు. పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు విని యోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబా టులో ఉన్నాయనే విషయా లను అడిగి తెలుసుకున్నా రు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ. 11 లక్షలు అందాయ ని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరిం చారు. అలాగే పంచాయతీ కి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రి య పురోగతిపై బీఎల్‌వోల ను అడిగి తెలుసుకున్నా రు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించిన ట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించి నట్లు బీఎల్‌వోలు తెలిపా రు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్ల ను కూడా తొలగించినట్లు వివరించారు. ఈ సందర్భం గా తొలగించిన మహిళలకు వారి మెట్టినింటి ప్రాంతంలో ఓటు నమోదు జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రశ్నించా రు. అందుకు బీఎల్‌వోలు, వారి ఎపిక్ నంబర్లను పరిశీ లించిన తర్వాతే జాబితా నుంచి పేర్లు తొలగించిన ట్లు, మరో రెండు రోజుల్లో గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రి య పూర్తవుతుందని తెలిపారు. గ్రామంలోని బీసీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రోడ్డు సమస్యకు పరిష్కారం చూపేలా తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళ్లు, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీ ల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

# విపక్షాలది చౌకబారు రాజకీయం

## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు

నారాయణపేట జూలై 24:నీట్ వ్యవహారంపై పార్లమెంట్ లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా విపక్షాలు రాజకీయ లబ్ధికోసం రచ్చ చేస్తూ చౌకబారు రాజకీయం చేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురివింద తన నలుపు ఎరగనట్లు విపక్షాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు.విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేపర్ లీక్ అయితే పట్టించుకొని ఆయా పార్టీలు నేడు దేశంలో అరాచకం సృష్టిస్తున్నయని మండిపడ్డారు.కానీ నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకున్న అనవసర రాద్ధాంతం చేస్తూ దేశాన్ని అస్థిర పరచడానికి కుట్ర పన్నాయని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో టెన్త్ పేపర్ లీకేజీ అయినప్పుడు బాధ్యత వహించి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు.కానీ విపక్షాల కుటిల రాజకీయాలను ప్రజలు గ్రహిస్తున్నారని తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఎల్ నినో ఎఫెక్ట్: రైతులు అప్రమత్తంగా ఉండాలి

## దుబ్బ తండా సర్పంచ్ మత్రు నాయక్, వ్యవసాయ అధికారులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్ , జూలై 24: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం పరిస్థితులు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపైమండలంలోని దుబ్బ తండా గ్రామ పంచాయతీ అవరణంలో స్థానిక సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మత్రు నాయక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు ఆలస్యంగా పడటం లేదా తక్కువగా కురిసే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, నేల తేమను కాపాడే వ్యవసాయ పద్ధతులు పాటించాలని వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సలహాలు, వాతావరణ హెచ్చరికలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం సభ్యులు,వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని ఎల్ నినో ప్రభావంపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# గుట్టకింది అన్నారం గ్రామంలో

## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి -- ఐద్వా డిమాండ్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్లగొండ మండలంలోని గుట్టకింది అన్నారం గ్రామంలో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ అన్నారు. గ్రామంలో నిర్వహించిన సర్వే సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆమె, తాగడానికి, వంట చేసుకోవడానికి కూడా నీరు లేక మహిళలు, చిన్నారులు, వృద్ధులు కిలోమీటర్ల దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గ్రామంలో వారానికి ఒక్కసారి లేదా అనియమితంగా మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, దీంతో ప్రజలు గంటల తరబడి నీటి కోసం వేచి ఉండాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. కానీ ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఐద్వా ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా మహిళలపై నీటి భారం పెరిగి వారి ఆరోగ్యం, ఉపాధి, కుటుంబ జీవనంపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగినన్ని మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి, గ్రామానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి భాగ్యమ్మ సభ్యులు సైదమ్మ పార్వతమ్మ అంజమ్మ లింగమ్మ సత్తమ్మ జాత రజిత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**పాలకవర్గంతో కలిసి ప్రతి ఇంటికి 6 మొక్కలు అందజేసిన సర్పంచ్ శ్రీరాములు**

కొత్తూర్ జులై 24 ( లోకల్ గైడ్ )పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఇందుకోసం అందరూ కృషి చేయాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో పాలకవర్గంతో కలిసి ఇంటింటికి ఆరు మొక్కలు సర్పంచ్ బోకుల శ్రీరాములు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవ మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణం సమతుల్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్న రాజు,ఉప సర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు,శ్రీను,నాయకులు లింగం, పాండు,శ్రీను,శ్రీశైలం,నరేష్,నజీర్,మల్లేష్,కుమార్,శేఖర్, ఖాదర్,చంద్రయ్య,కొమరమ్మ, సుజాత,ప్రభాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా

# జూలై 26న 'రిజర్వేషన్ డే' సభ

బహుజన సేన ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 24 చత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 26న బాగ్‌లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న 'రిజర్వేషన్ డే' సభకు సంబంధించిన కరపత్రాన్ని బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వర్కాల శేఖర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు పలు రాష్ట్రాల్లో వివిధ రూపాల్లో నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఈడబ్ల్యూఎస్ పేరుతో అమలు చేస్తున్న రిజర్వేషన్ విధానం వల్ల బహుజన వర్గాలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.రిజర్వేషన్ పితామహుడిగా పేరుగాంచిన చత్రపతి సాహు మహారాజ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషి వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు లభించాయని గుర్తు చేశారు. దేశ జనాభాలో అధిక శాతం ఉన్న బహుజన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక పురోగతికి రిజర్వేషన్లు కీలకమని అన్నారు.జూలై 26న నిర్వహించే రిజర్వేషన్ డే సభకు విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతున్న ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల రాములు యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు బానావత్ హనుమంత్ నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, మైనార్టీ యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రఫీ, శివ, అలివేలు, నాగలక్ష్మి, జంగమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ప్రతి నెల మూడవ శుక్రవారం సమీక్ష**

**ఖమ్మం కార్పొరేషన్, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలు గుర్తించాలి**

**మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలి**

**రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూలై - 24:లోకల్ గైడ్ :జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికీ దాదాపు ప్రతి రోజూ ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు.ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, పోలీస్, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రోడ్లను పరిశీలించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిపాదనలు, ప్రణాళికలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.వేగ నియంత్రణ కోసం ప్రతిచోటా స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్ వంటి ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ చర్యలను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు.జాతీయ రహదారుల వెంట హోటళ్లు ,, ధాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి సందేశం వెళ్లేలా వ్యవహరించాలని తెలిపారు. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.జాతీయ రహదారులపై గుర్తించిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాక్సెస్ రోడ్లను తొలగించాలని, అనుమతులు లేని హోటళ్లు, ధాబాల వద్ద ఏర్పాటు చేసిన అక్రమ ప్రవేశ మార్గాలను కూడా తొలగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే స్టాళ్లను సున్నితంగా తొలగించాలని, వీధివ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుంటూనే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించే ప్రాంతాల్లో వ్యాపారాలను నియంత్రించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతించరాదన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణ ప్రాంతాల్లో నో-వెండింగ్/రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్‌ను పూర్తిగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, బెంగళూరులో అమలవుతున్న శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో దశలవారీగా స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఈ చర్యలు నిషేధం కోసం కాదని, క్రమబద్ధీకరణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, పెద్ద షాపింగ్ సముదాయాల వద్ద కూడా పార్కింగ్‌ను సక్రమంగా నియంత్రించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న రూ.1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ అత్యవసర వైద్య చికిత్స సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన తొలి గంటను 'గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు వెంటనే చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కేటీఆర్

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూరులో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**హాజరైన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకుడు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్**



కొత్తూర్ జులై 24 (లోకల్ గైడ్)కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,సీనియర్ నాయకుడు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై, కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా కేటీఆర్ గుర్తింపు పొందారని అన్నారు.కేటీఆర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాని, నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్,మాధవి గోపాల్ గౌడ్,ప్రసన్నలత యాదయ్య,మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,గూడూరు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి,కర్రోల లక్ష్మయ్య,దేశాల జైపాల్,జోగు బాలరాజ్,మధుసూదన్ రావు,జంగ గళ్ళ శివకుమార్, బ్యాగరి రాజు,కడాల శ్రీశైలం,పీర్లగూడెం శ్రీశైలం గౌడ్,కుమ్మరి వెంకటేష్, దేశాల భీమయ్య, ఆంజనేయులు,శ్రీను చారి, యాదయ్య,జంగయ్య యాదవ్,భాస్కర్ గౌడ్,బాలు,మేకల రాఘవేందర్ యాదవ్,రాము,కృష్ణ,చింటు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**నీట్ పేపర్ లీకేజీపై నిరసన.. విద్యార్థులపై లాఠీచార్జీని ఖండించిన యండి ఫరీద్**



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 24 నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా, అలాగే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎన్ఎస్‌యూఐ, డీవైఎఫ్ఐ పిలుపుతో ఆమనగల్లు లో విద్యాసంస్థల బంద్ విజయవంతం.శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థి నాయకులు విద్యాసంస్థలను సందర్శించి బంద్‌కు మద్దతు కోరగా పలు విద్యాసంస్థలు సహకరించాయి.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి యండి ఫరీద్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాహుల్ గాంధీపై జరిగిన నిర్బంధ చర్యలు, నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, వారి న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు మహేష్, శివ, సలీం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంతులాల్ పోడ్ తండ గ్రామపంచాయతీలో మెగా మెడికల్ క్యాంప్

**ఈ మెగా మెడికల్ క్యాంపుకు తండోపతండాలుగా తరలి వచ్చిన జనం**



లోకల్ గైడు న్యూస్ తెలంగాణ బయ్యారం మండలం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీలో ఈరోజు సర్పంచ్ అండ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాని ఉద్దేశించి సర్పంచ్ గుగులోత్ మణి మాట్లాడుతూ వర్షాకాలం లో సిజినల్ వ్యాధులు విస్తరిస్తాయి కావున ప్రతి ఒక్క కుటుంబ సభ్యులందరూ ఈ మెగా మెడికల్ క్యాంపుకు వచ్చి మీకున్న ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు తెలియజేసి దానికి సంబంధించినటువంటి మెడిసిన్ తీసుకువెళ్లి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తప్పకుండా మెడిసిన్ వాడాలని ఆమె అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తాయి కావున మీ ఇంటి ఆవరణలో వర్షపు నీరు కానీ మురికి నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ మణి ఉప సర్పంచ్. మట్ల. కిషోర్ వార్డ్ మెంబర్స్ ఆశ వర్కర్స్. ఏఎన్ఎంస్. ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని కలెక్టర్‌కు వినతి

**డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు.. సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్**



లోకల్ గైడ్:ఆమనగల్లు, జూలై 24 రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పురపాలక సంఘం 13వ వార్డు పరిధిలోని సర్వే నంబర్ 662/ఆ/2లో చట్టవిరుద్ధంగా డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, రాతిగుట్టల తొలగింపు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో, సంబంధిత శాఖల అనుమతులు, పర్యావరణ అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ, పేలుడు పదార్థాల వినియోగానికి సంబంధించిన చట్టబద్ధ అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేలుళ్ల కారణంగా శబ్ద, దుమ్ము కాలుష్యం పెరిగి స్థానిక ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని, పేలుళ్ల సమయంలో రాళ్లు ఎగిరిపడే ప్రమాదంతో పాటు ఇళ్లలో కంపనలు ఏర్పడి గోడలకు పగుళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు.బ్లాస్టింగ్‌కు ముందు ప్రజలను అప్రమత్తం చేయకపోవడం, భద్రతా చర్యలు పాటించకపోవడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు, పర్యావరణ సమతుల్యతపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 662/ఆ/2లో జరుగుతున్న డ్రిల్లింగ్, బ్లాస్టింగ్, మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, రెవెన్యూ, మైనింగ్, పోలీసు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సంయుక్త విచారణ నిర్వహించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించినట్లు తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో జంతుక శివ, పులికంటి మహేష్, గోరేటి జగన్, వంకశ్వరం బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**ఎఫ్ సి ఎన్ అనాధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిలి**

**కేటీఆర్ జన్మదిన వేడుకలలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ లోని ఖీజచీ ఆశ్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి వృద్ధులకు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని



వృద్ధులకు భోజనం వడ్డించారు.కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సమాజంలోని నిరుపేదలకు, అనాథలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌస్ జానీ,వాని పాండురంగ రెడ్డి,బిఎస్ సుధీర్,నందారం అశోక్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ రాజు,యుగంధర్,కానుగు అనంతయ్య,నందకిశోర్,చెట్ల నరసింహ,చిన్న యాదగిరి సర్పంచులు కిరణ్ కుమార్ గౌడ్,భూపాల్ రెడ్డి,నాగిళ్ళ వెంకటేష్,మాదేవ్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి,భైకాని శివ, యాదవ్ రెడ్డి,శేఖర్ పంతులు, ఆంజనేయులు యాదవ్, తుకారాం, లడ్డు, మన్మధరెడ్డి నాగరాజు, వెంకటేష్ పల్లటి కృష్ణయ్య, కేశంపేట మురళి, రాంచందర్ నాయక్, నరేందర్ రెడ్డి,కాటికె నరేందర్, అబ్బీ, శ్రీనివాస్, హన్మయ్య, చిన్న నాయక్,ప్రవీణ్, వినోద్ నాయక్, రతన్ నాయక్ సంతపూర్ అశోక్,శశి,ఆల్వాల్ శేఖర్,తొమ్మిది రేకుల కోశోర్, బద్రు నాయక్, శేఖర్ యాదవ్,వేములనర్వ మల్లేష్,జిల్లేడు చౌదరి గూడ మండల మాజీ సర్పంచుల సంఘమ్ ప్రెసిడెంట్ మీది గడ్డ బాబురావు,రమేష్ నాయక్,ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, ముష్టి పల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య, మల్కాపడ్ గ్రామ సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్లు శ్రీశైలం, హరి నాయక్, నర్సింహులు,పెద్ద ఎల్క్ చర్ల గ్రామ ఉప సర్పంచ్ గుడిసె బాలరాజ్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,మాజీ ఎంపీటీసీ రమేష్ నాయకులు జగదీష్, మాన్య నాయక్, నవీన్ పటేల్, జాకారం మల్లేష్, చందు నాయక్,నర్సింహులు, గోవింద్,నాయకులు సలీమ్ భాయ్,బిలాల్ భాయ్,దినేష్ సాగర్,రామ్ చందర్,అల్లాడ శేఖర్,నడికుడ సంతోష్ యాదవ్,సరికొండ మల్లేశ్,తమ్మకొండ సురేష్,రమేష్ నాయక్, గోపాల్ గౌడ్,ఇబ్రహీంలడ్డు,కొమరేష్,అన్మరీ రాజు,శేఖర్, ఎలికట్ట మహేష్,భరత్,శివ,నాగేష్, సిద్ధిక్.కొందుర్గు మండలం నాయకులు మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి విశ్వనాథపూర్ సర్పంచ్ సుందు రాములు డిప్యూటీ సర్పంచ్ బాలరాజ్ రేగడి చిలకమరి గోనె నర్సింహ రెడ్డి,బూచంగారి హరీశ్వర్ రెడ్డి శివకిరణ్ రెడ్డి,గోనె వీరేందర్ రెడ్డి ఎడ్ల రవి,మల్లారెడ్డి గూడం రాకేష్,నాగిళ్ల బాలయ్య గుర్ల గణేష్,పామిడి రమేష్,బీ రాఘవేందర్ రెడ్డి పామిడి నగేష్ రాకేష్,ఇంకెపలీ రవి,చింటూ,లతీఫ్ తదితరులుపాల్గొన్నారు.

# పేట లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట జూలై 24:బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ 50 వ జన్మదిన వేడుకలను శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు.రాష్ట్ర ప్రజల సేవలో తరించేందుకు కేటీఆర్ కు భవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ల కాకర్ల నారాయణమ్మ, భరత్,పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,చెన్నారెడ్డి,జగదీష్,ప్రకాష్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాగనూర్ లోఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట జూలై 24: మాగనూరు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి సిరిసిల్ల శాసనస భ్యులు కల్వకుంట్ల తారక రామారావు 50 జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగాజరుపుకున్నారుఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి అనంతరం కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు పూల రాము ఈశ్వర్ సీనియర్ నాయకులు పోస్ట్ అశోక్ ఏగునూరు వెంకటేష్ బుడగ జంగం నారాయణ వాకిటి రాజు గజపతి అశోక్ గౌడ్ గుడిసె కృష్ణయ్య సగరం నరసింహ సగరం రవి బాస్కోడ్ నవీన్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నియంత్రణకు ప్రత్యేక జాతీయ విధానం తీసుకురావాలి

## కేంద్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ కు ఎంపీ డాక్టర్ మల్లు రవి విజ్ఞప్తి



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 24 దేశంలో క్యాన్సర్ వ్యాధి నివారణ, నియంత్రణకు మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాతీయ విధానాన్ని రూపొందించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మల్లు రవి కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఆరోగ్యశాఖ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ముందస్తు అవగాహన, ప్రారంభ దశలోనే గుర్తింపు, సకాలంలో చికిత్స అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కోరారు.ప్రజల ఆరోగ్యం అనేది కేవలం వైద్యసేవల కే పరిమితం కాదని, స్వచ్ఛమైన పర్యావరణం, సమతుల్య పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమర్థవంతమైన ప్రజారోగ్య వ్యవస్థ కలిసొస్తేనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్యాన్సర్ పై అవగాహన, నిర్ధారణ, చికిత్స, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.క్యాన్సర్ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డాక్టర్ మల్లు రవి విజ్ఞప్తి చేశారు.

మాగనూర్ లోఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట జూలై 24: మాగనూరు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి సిరిసిల్ల శాసనస భ్యులు కల్వకుంట్ల తారక రామారావు 50 జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగాజరుపుకున్నారుఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేసి అనంతరం కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు పూల రాము ఈశ్వర్ సీనియర్ నాయకులు పోస్ట్ అశోక్ ఏగునూరు వెంకటేష్ బుడగ జంగం నారాయణ వాకిటి రాజు గజపతి అశోక్ గౌడ్ గుడిసె కృష్ణయ్య సగరం నరసింహ సగరం రవి బాస్కోడ్ నవీన్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాగనూర్ లో యూత్ కాంగ్రెస్ ధర్నా



నారాయణపేట జూలై 24:నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా జంతర్ మంతర్ లో విద్యార్థుల ధర్నా లో విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయిస్తున్న బిజెపి ప్రభుత్వం పై రాహుల్ గాంధీ ప్రియాంక , గాంధీ గారు మోడీ ఇంటి ముందు ధర్నా చేస్తుండగా వారిని అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా శుక్రవారం మాగనూర్ జాతీయ రహదారిపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూనీట్ పేపర్ లీక్‌పై పూర్తి స్థాయి, పారదర్శక దర్యాప్తు జరపాలని,దోషులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలనీ,విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.విద్యార్థుల భవి ష్యత్తుతో ఆటలాడిన వారి ని కాపాడే ప్రయత్నాలు ఆపాలనీ,ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన నాయకులు, కార్యకర్తలపై పెట్టిన చర్యలను ఉపసంహ రించుకోవాలన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు , మాజి ఎంపీపీ , గ్రామాల సర్పంచు లు , ఉప సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు , మైనారిటీ సెల్ నాయకులు , యువకులు , మండల కాంగ్రెస్ నాయ కులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూముల రీ-- సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

## -- జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 24:భూముల రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ చెప్పారు. ఎల్-నినో ప్రభావంపై రైతులకు అవగాహన -- ప్రత్యామ్నాయ పంటల సాగుకు సూచనలు చేశారు. ఘన్‌పూర్ మండలంలోని ల్యాండ్ రీ-సర్వే పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన మల్కాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మల్కాపూర్ గ్రామాన్ని ల్యాండ్ రీ-సర్వే పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం ప్రత్యేక అవకాశమన్నారు. భూముల రికార్డులను సమగ్రంగా, పారదర్శకంగా నవీకరించడం, భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, డిజిటల్ భూ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ల్యాండ్ రీ-సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులు తమ భూముల సరిహద్దుల నిర్ధారణలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామస్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఎల్-నినో ప్రభావంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ, రాబోయే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక పంట రకాల ఎంపిక, బిందు సేద్యం (మైక్రో ఇరిగేషన్) వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని తెలిపారు.ఉద్యానవన పంటల సాగులో నేల తేమను కాపాడుకునే చర్యలు చేపట్టడంతో పాటు, దిగుబడి తగ్గకుండా శాస్త్రీయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. ఎల్-నినో ప్రభావానికి సంబంధించిన అన్ని జాగ్రత్తలు, సాంకేతిక సూచనలను క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందిస్తూ అందుబాటులో ఉండాలని మండల స్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు (ఏఓలు), ఉద్యానవన అధికారులు మరియు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూలై 26న మధిర నియోజకవర్గం జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశం

**భారీగా హాజరై విజయవంతం చేయాలని తాళ్లూరు డేవిడ్ పిలుపు**




మధిర :లోకల్ గైడ్ : మధిర నియోజకవర్గ జనసేన పార్టీ పీఓసీ సభ్యుడు తాళ్లూరు డేవిడ్ అధ్యక్షతన మధిర క్లబ్ కాంప్లెక్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 26వ తేదీ (ఆదివారం) మధిర నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ హెల్త్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గడల శ్రీనివాసరావు హాజరుకానున్నారని చెప్పారు.పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి, పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ సూచనల మేరకు గ్రామ, బూత్, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయి కమిటీల ఏర్పాటుకు కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే మధిర నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి అన్ని కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి జనసైనికులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అనుముల నరేష్, జనసేన వీర మహిళ తోట దీపకల, జనసేన నాయకులు జొన్నల గడ్డ.భద్ర,పగడాల పవన్, నాగసాయి, ఈశ్వర్, తుమ్మాటి మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు ఐక్యంగా సాగుదాం

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

## టీయూడబ్ల్యూజే హెచ్--143 సభ్యత్వ నమోదు ప్రారంభం



నారాయణపేట జూలై 24:జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే హెచ్--143) నాయకులు పేర్కొన్నారు. జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. జిల్లా అధ్యక్షుడు కాలాల్ ఆనంద్ కుమార్ గౌడ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వారధి నవీన్ కుమార్, టెంజూ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ప్రజాస్వామ్యంలో జర్నలిస్టు ల పాత్ర కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడి యా ప్రతినిధులు నిరంత రం పనిచేస్తున్నారని నాపేర్కొన్నారు. విధి నిర్వహ ణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటి తంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులను సంఘం పరిధిలోకి తీసుకు వచ్చి వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల అమలు, అక్రిడిటేషన్, ఆరోగ్య భద్ర త, ఇళ్ల స్థలాలు, వృత్తిప రమైన భద్రత తదితర అంశాలపై నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు తెలి పారు. జర్నలిస్టుల సమస్య లను గుర్తించి వాటి పరి ష్కారానికి యూనియన్ తరఫున కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.సభ్యత్వ నమోదుకు పిలుపుఅర్హులైన జర్నలిస్టులు యూనియన్ సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకు లు డి. నారాయణ, లింగం మహ్మద్ రఫీ, హర్షద్ పైస ల్, జహీర్ సోఫీ, మోహన్ రాజ్, తాటి మధు, హుసేన్ పాషా, మహ్మద్ హుసేన్, సంతోష్, వెంకట్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై నిర్బంధానికి నిరసనగా కారేపల్లిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఎస్ఎఫ్ఐ --డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం -- నీట్ పేపర్ లీకేజీ , విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన నాయకులు**




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 24: ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నిర్బంధ చర్యలకు నిరసనగా విద్యార్థి సంఘాల పిలుపు మేరకు సింగరేణి మండలంలోని కారేపల్లిలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ --డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుంచి కారేపల్లి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన చేపట్టి, అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు.డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు కే. నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కే. నాగేశ్వరరావు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్, వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ ప్రయోగించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వం పరీక్షల పారదర్శకతను కూడా నిర్ధారించలేకపోయిందని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, కాకాటి పృథ్వి, ఆదేర్ల నాగరాజు, భూక్య శరత్, ఎడారి నవీన్‌తో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ ను ఎదుర్కోవడానికి మనోధైర్యమే గొప్ప ఆయుధం

## యశోద ఆసుపత్రి డాక్టర్ రామకృష్ణ ప్రసాద్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై24(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యాన్ని మించిన వైద్యం మరొకటి లేదని సికింద్రాబాద్‌యశోద ఆసుపత్రి అంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం హనుమకొండలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో రేడియేషన్‌ఆంకాలజీ విభాగంలో 'హైపర్ఆర్క్' సాంకేతికత ద్వారా క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు.ఈ టెక్నాలజీద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతానికే రేడియేషన్ అందించడంతో మిగతా శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలాతక్కువగా ఉంటాయని వివరించారు. ఈ హైపర్ఆర్క్ మిషన్ ఇండియాలో ఎక్కడ లేదని,ఒక్క సికింద్రాబాద్ యశోదఆసుపత్రిలో మాత్రమే ఉంటుందని,ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సదస్సులునిర్వహిస్తున్నామని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనిఅన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికే అనేక మంది క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించికోలుకునేలా చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి రమేష్ వర్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

## ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను చర్ల బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 100 మంది రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసి మానవతా సేవను చాటుకున్నారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, పారిశ్రామిక రంగ విస్తరణ, ఐటీ రంగ ప్రగతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచ స్థాయి ఐటీ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయంటే అందుకు కేటీఆర్ దూరదృష్టి, కృషియే కారణమని పేర్కొన్నారు. సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ దేశవ్యాప్తంగా యువ నాయకులకు ఆయన ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకత్వంలో పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిని రాంబాబు, గోరింట్ల వెంకటేశ్వరరావు, బొజ్జ సాయి ప్రణయ్ (బాచి), బేతంచర్ల నర్సవేణి, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పెద్ద మిడిసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, పాశిగంటి సంధ్య, పాశిగంటి సంతోష్, కవ్వాల రాము, సింగ సంతోష్, రావుల కిషోర్, ఎడ్ల రామదాసు, తెల్లం లక్ష్మీనారాయణ, మామిడి రాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర, గుమ్మల సత్యనారాయణ, దుబ్బ సమ్మయ్య, సాదిక్, గాదంశెట్టి కిషోర్, సృజన్, కుకడపు సాయి, ఎర్రావుల ప్రేమ్, వంకాయల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు

కారేపల్లిలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ





ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 24:వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కారేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో, కారేపల్లి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) సమక్షంలో జన్మదిన వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల దినోత్సవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, యువత మరియు రైతుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు.జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, మొక్కల నాటకం, పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, రోగులకు పండ్ల పంపిణీ వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వైరా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా జన్మదిన వేడుకలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.కారేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలి.

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్ విజయవంతం.

ఎస్ ఎఫ్ ఐ రాజేంద్రనగర్ మండలంలో ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ, బంద్



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ) నీట్ పేపర్ లీకేజీతో లక్షాలాది మంది విద్యార్థుల జీవితాల నాశనానికి కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవీకి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ కుమార్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా శుక్రవారం రాజేంద్ర నగర్ నియోజకవర్గం లోని విద్యా సంస్థ లను బంద్ చేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లోని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పేపరు లీకేజ్ చేసి లక్షల విద్యార్థుల జీవితాల ఆటలాడుతూ పేపర్ లీకేజ్ కు పాల్పడడం దుర్మార్గమైన చర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ ఆ మంత్రిని పదవి నుండి భర్తర్ఫ్ చేయాలని మేధావులు విద్యార్థులు అనేక ప్రజా సంఘాలు, కాక్రోచ్ పార్టీ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ పోరాటం చేస్తుంటే వారి పైన అమానుషంగా పోలీసులు నిర్దక్షణంగా లాటి చార్జీ, ఫైరింగ్ చేస్తూ విద్యార్థులని చూడకుండా అనేకమంది ఆడపిల్లలపై దుర్మార్గంగా దాడులు చేసి గాయపరిచారని ఆరోపించారు. విద్యార్థులకు చావుకు కారణమైనటువంటి బిజెపి ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా మరొకవైపు ఢిల్లీలో అనేక రకాల చట్టాల పేరుతోఇప్పటికి దాడులు కొనసాగిస్తున్నదని, వీటికి నిదర్శనంగా దేశంలో ఉన్నటువంటి విద్యార్థులు అందరూ ఏకమై పోరాడినటువంటి పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు చదువుతూ పోరాడాలని వారు పిలుపునివ్వచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలు, విద్యా రంగ ప్రైవేటీకరణ, కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా ఎస్ ఎఫ్ ఐ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.ఎస్ ఎఫ్ ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు తనిష్క్ యాదవ్, కోశాధికారి సంజయ్ ల అధ్యక్షతన విద్యార్థులు రాజేంద్రనగర్ మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిష్క్ యాదవ్ మాట్లాడుతూ... కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. విద్యను కార్పొరేట్ కు అప్పజెప్పే ఎన్ ఈ పి -2020, ఫీజుల పెంపు, ఉద్యోగాల కొరత, 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతుందని విద్యార్థులు, యువకులు, కార్మికులు అందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఇదన్నారు.ప్రైవేటు కాలేజీల ఫీజులు ఆకాశాన్నంటుతున్నాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సంజయ్, రేవాన్. నాగనీ అభినవ్. శాంసన్ . మహేష్. వినయ్. విష్ణలి. లోని వివిధ స్కూళ్లు, కళాశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ బంద్ కు ప్రజలు, వ్యాపారులు, కార్మికులు సంఘీభావం తెలిపారు.

### ఎస్ ఎఫ్ ఐ డిమాండ్లు

1. ఎన్ ఈ పీ 2020 రద్దు చేయాలి2. విద్య, వైద్య రంగాలకు బడ్జెట్ పెంచాలి 3. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి4. 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి5. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి6. కేంద్ర విద్య శాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. 7 విద్యార్థులపై ఢిల్లీలో పోలీసులు జరిపిన లాటి చార్జ్ నీ ఖండిస్తున్నాం, వెంటనే విద్యార్థుల డిమాండ్లను పరిష్కారం చేయాలి.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

నందిగామ నూతన సీఐ వీరబాబును సన్మానించిన సిడి తాండ పాలకవర్గం




కొత్తూర్ జులై 24 ( లోకల్ గైడ్) శాంతి భద్రతల పరిరక్షణతో పాటు బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై పారదర్శకంగా విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. శుక్రవారం నందిగామ పోలీస్ స్టేషన్లో నూతన సీఐ వీరబాబును సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్ పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నందిగామ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీను నాయక్,పత్తి శ్రీను నాయక్,తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 'నరేందర్ రెడ్డి విజయం నేటి యువతకు స్ఫూర్తిదాయకం': తుంబూరు దయాకర్ రెడ్డి



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం : రాకెట్ శాస్త్రవేత్త మోర్తాల నరేందర్ రెడ్డి సాధించిన విజయం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కొనియాడారు. 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రయోగించిన 'విక్రమ్-1' రాకెట్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఖమ్మం జిల్లా వాసి నరేందర్ రెడ్డిని శుక్రవారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చి అంతరిక్ష పరిశోధనా రంగంలో జిల్లా ఖ్యాతిని పెంచడం అభినందనీయమన్నారు. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడాలి: డీఎంహెచ్‌వో డా. సి.హెచ్. ధనరాజ్



సిద్దిపేట, జూలై 24 (లోకల్ గైడ్): ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించే దిశగా జిల్లా వైద్య ᴅ ఆరోగ్యశాఖ అధికారి డా. సి.హెచ్. ధనరాజ్, ఉప జిల్లా వైద్య ᴅ ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం ఆర్విఎం మెడికల్ కాలేజీ, సింగన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆర్విఎం మెడికల్ కాలేజీలో ౹ాజఢూచీణు చట్టం అమలు తీరును పరిశీలించిన డీఎంహెచ్‌వో, స్కానింగ్ గది, రికార్డులు, స్కానింగ్ యంత్రాల పనితీరును తనిఖీ చేసి సంబంధిత అధికారులకు చట్టంపై సూచనలు చేశారు.అనంతరం సింగన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు, ఫార్మసీ, ప్రయోగశాల (ల్యాబ్), ఔషధాల నిల్వలు, నమూనాల సేకరణ విధానాన్ని పరిశీలించారు. వైద్యాధికారి, సిబ్బందితో సమావేశమై జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించి, ప్రతి కార్యక్రమంలో 100 శాతం లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ సేవలను పెంచడంతో పాటు ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లు, ఆరోగ్య రికార్డుల నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, విధి వేళలను కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి డీఎంహెచ్‌వో ఆదేశించారు.ఈ తనిఖీలో వైద్యాధికారి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన భోజనం--ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం వేగవంతం చేయాలి: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, జూలై 24(లోకల్ గైడ్): కోహెడ మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి విస్తృతంగా పర్యటించి, తంగళ్లపల్లి గ్రామ శివారులో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను, అనంతరం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను ఆకస్మికంగా పరిశీలించారు.తంగళ్లపల్లి వద్ద 23 ఎకరాల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోనే అత్యాధునిక మై-వన్ టెక్నాలజీతో ఇటుకలు లేకుండా నిర్మిస్తున్న ఈ విద్యాసంస్థ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, అన్నం, క్యాబేజీ కూర, పప్పు, రసం, పెరుగు నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, ప్రతి వంటకం రుచికరంగా, నాణ్యంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు.స్టాక్ రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వంట సరుకులను విద్యార్థులతో ఏర్పాటు చేసిన మెస్ కమిటీ సమక్షంలోనే అందించాలని స్పష్టం చేశారు. టిఫిన్, భోజనం, స్నాక్స్, రాత్రి భోజనానికి సరుకులు కొలత ప్రకారం అందించిన తర్వాతే రికార్డుల్లో నమోదు చేయాలని, నిబంధనలు పాటించని వారిపై విచారణ చేపట్టాలని డిసిఓను ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని గురుకులాల్లో మెస్ కమిటీలను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వాజేడు లో ఘనంగా కె.టి.ఆర్ పుట్టిన రోజు వేడుకలు ..




వాజేడు, లొకల్ గైడ్ :- బి ఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.ఈరోజు కేటీఆర్ గారి 50వ జన్మదిన వేడుకలను వాజేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. యువతరం నాయకుడు కేటీఆర్ కలకాలం ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో ఘనంగా నిర్వహించుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మండల పార్టీ నాయకులు మండల అధ్యక్షులు పెనుమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూగురు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోధబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది , ధర్మవరం కేంద్రంలో స్థానిక నేతలు కొత్తగట్టు సాంబం మరియు సర్పంచ్ బెనిని , గార తిరుపతి ,బొల్లె శేషు మానసిక వికలాంగులకు నిత్య అవసర సరుకులు మరియు పండ్లు పంపిణీ చేసినారు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మడిగ తిరుపతి యాదవ్ మాజీ ఎంపిటిసి గొంది రమణ రావు ,పార్టీ సీనియర్ నాయకులు చెన్నం సాంబశివరావు ,సిర్మర్తి శ్రీనివాస్ జాపాకుల తాతారావు ,తంగేళ్లపల్లి రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్ ,యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్ ,సెగ్గం ప్రశాంత్ బోధ బోయిన సత్యం కుడుముల చంటి తల్లడి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లోని భారతీయుల రక్షణకు కేంద్రం ఎలాంటి చర్యలు చేపడుతోంది..?



లోకల్ గైడ్. ఖమ్మంగత కొన్నేళ్లుగా విదేశాల్లో భారతీయులపై దాడులు, నిర్బంధాలు పెరిగాయా..లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి న్యూ ఢిల్లీ:విదేశాల్లో సంక్షోభాలు, యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు భారతీయ పౌరులను సురక్షితంగా రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు, కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం ఘటనలు గత మూడేళ్లలో పెరిగాయా? దేశాల వారీగా అటువంటి ఘటనల వివరాలు ఏమిటి? రాయబార కార్యాలయాలు అందించిన సహాయం ఎంత? సంఘర్షణ ప్రాంతాల నుంచి భారతీయులను సకాలంలో తరలించేందుకు తీసుకున్న దౌత్యపరమైన, అత్యవసర చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు కేంద్రం సభలో వివరాలు వెల్లడించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత రాయభార కార్యాలయాల ద్వారా సత్వర చర్యలు విదేశాల్లో భారతీయ పౌరులు, విద్యార్థులు లేదా కార్మికులపై దాడులు, వేధింపులు, అక్రమ నిర్బంధం వంటి ఘటనలు ఎదురైనప్పుడు ఆయా దేశాల భారతీయ రాయబార కార్యాలయాలు వెంటనే స్పందిస్తున్నాయని కేంద్రం తెలిపింది. సంబంధిత దేశాల అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందించడంతో పాటు, దర్యాప్తు వేగవంతం చేసి దోషులకు చట్టపరమైన శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఈ సమస్యలను దౌత్యపరమైన చర్చలు మరియు అధికారిక వేదికల ద్వారా ఆయా దేశాల ప్రభుత్వాల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. విదేశాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు.తక్షణమే స్పందించేందుకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ర్యాపిడ్ రెస్పాన్స్ సెల్' పనిచేస్తోందని, ఇది అన్ని రక్షణ విభాగాలు, సేవలు మరియు మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటుందని తెలిపింది. డిజిటల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సొల్యూషన్ ను కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించింది.గత రెండేళ్లలో చేపట్టిన ఆపరేషన్ల వివరాలు2024 లో హైటిల 'ఆపరేషన్ ఇంద్రవతి' ద్వారా 17 మందిని, కువైట్‌లో ప్రత్యేక విమానం ద్వారా 45 మంది మృతదేహాలను తరలించారు. అలాగే 2024-25 లో సిరియా నుండి 86 మందిని, 2022-25 మధ్య కాలంలో ఇరాక్ నుండి 135 మందిని రక్షించారు. 2025లో ఇరాన్‌లో 3,597 మందిని, అలాగే ఇజ్రాయెల్‌లో 818 మందిని సురక్షితంగా రప్పించారు. 2025లో శ్రీలంకలో చేపట్టిన హెచ్ఏడీఆర్ 'ఆపరేషన్ సాగర్ బంధు' ద్వారా ప్రత్యేక ×ూఫీ విమానాలు మరియు వాణిజ్య విమానాల ద్వారా మొత్తం 2,500 మంది భారతీయులు క్షేమంగా చేరుకున్నారు. 2025-26లో మయన్మార్-థాయ్‌లాండ్ సరిహద్దు ప్రాంతాల్లోని సైబర్ నేర కేంద్రాల నుంచి 1,741 మంది భారతీయ పౌరులను రప్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో 2026లో పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఇరాన్ నుండి ఆర్మేనియా మీదుగా సరిహద్దు దాటి వచ్చి అందుబాటులో 2,557 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆయా వివరాలను సభ ముందుంచింది.లితెలంగాణలో 17 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పూర్తిదేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధిపై లోక్‌సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం వివరాలు అందజేసింది. తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 40 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదం పొందగా, వాటిలో 17 యూనిట్లు పూర్తై విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టుల నిమిత్తం రూ. 7,623 లక్షలు మంజూరు కాగా, రూ. 6,053 లక్షలు వినియోగించబడ్డాయి. అలాగే వివిధ కేంద్ర పథకాల కింద మరో 13 యూనిట్లు మంజూరు కాగా అవి ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## కొందుర్గు మండల కేంద్రంలో కల్వకుంట్ల తారక రామారావు 50 వ జన్మ దిన వేడుకలు..

ఆనందోత్సాహాల మధ్య ప్రజా నాయకుని ఘనమైన జన్మదిన వేడుకలులి

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన స్థానిక మండల నాయకులు

మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి

మాజీ జెపి టీసీ తనయుడు ఎదిర రామకృష్ణ.చౌడాపురం ప్రభాకర్



లోకల్ గైడ్ న్యూస్ 24 కొందుర్గ్..కొందుర్గు మండల కేంద్రంలోనీ బస్ స్టాండ్ ఆవరణలో తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు మాజీ పురపాలక, శాఖ మాత్యులు, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కకల్వకుంట్ల తారక రామారావు 50 వ పుట్టినరోజు.పుట్టినరోజు రోజు సందర్భంగా స్థానిక నాయకులు ఘనంగా కేక్ కటింగ్ చేసి వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ సీట్లను పంపిణీ చేశారు....ఈ సందర్భంగా మాజి మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ ఇతరులు మాట్లాడుతూ కి టి ఆర్ గొప్ప నాయకులు అని, మాజి ఐ టి శాఖ మాత్రిగా పనిచేసి ఎన్నో పరిశ్రమలు తెలంగాణ కు తెచ్చి యువతకి, ఉద్యోగాల కల్పనకు కృషీ చేశారు అని, రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడానికి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేపట్టాడని, రానున్న రోజుల్లో గొప్ప నాయకునిగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర 0లో ఒక ప్రభంజనం సృష్టిస్తాడని అతనికి ఆయుష్షు ఆరోగ్యాలు ఉండి అందరి దేవుళ్ళ ఆశీర్వాదం ఉండాలి జై కె సి ఆర్ జై జై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు ఈకార్యక్రమంలో పాల్గొన్న మాజి మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ, మాజీ ఎంపీపీ కుమారుడు పి. గోపాల్, దర్గా రామచంద్రయ్య, రాజ రామేశ్వర రెడ్డి, విశ్వ నాథ్ పూర్ సర్పంచ్ సుందు రాములు,గోపాల్ నాయక్, అబ్దుల్ కలాం, నాగం కృష్ణ,వెంకటయ్య, సత్యం, వెంకట్ రెడ్డి, మాన్కా కుమార్, చింటూ నాయక్, రవీందర్ గౌడ్, దయ్యాల శేఖర్, గుడిసె సచిన్, కె. బాల్రాజ్, బి నాగేష్, పి శేఖర్ టేకులపల్లి కృష్ణ, పి రాజేందర్, పి శ్రీనివాస్, బి. బాలరాజ్, బి యాదగిరి, యాదయ్య, వెంకటేష్ యాదవ్, వెంకటేష్, యాదిరెడ్డి, డి శ్రీనివాస్, ఉప్పరి సత్యం, కబీర్ కృష్ణ, కబీర్ శ్రీకాంత్, కబీర్ మల్లేష్, చెరుకుపల్లి నర్సిం లు, మక్తల యాదయ్య, టేకులపల్లి నర్సింలు, కిష్టయ్య, నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నార....

## బీసీల ఆలోచన మరింత పదునెక్కాలి.

మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగరావుతో గుండు వెంకటేశ్వర్లు బెస్త.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు గారిని తెలంగాణ బెస్త సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్త మర్యాదపూర్వకాంగ కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనాదిగా బీసీలకు సంబంధించిన, బీసీలకు జరుగుతున్న అన్యాయం మీద చర్చించడం జరిగింది. బీసీల ఆలోచనలో మార్పు రావాల్సిన అవసరం ఉన్నదని, బీసీల ఆలోచన మరింత పదునెక్కాలని, బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయడానికి ఒక అద్భుతమైనటువంటి వేదిక మన ఆలోచన సమితి అని వారు ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. బీసీల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి అనేకమంది నాయకులు ఉన్నప్పటికీ కటకం నరసింగరావు గారు ఒక వినూత్న దృక్పథంతో, సరికొత్త ఆలోచనతో మన ఆలోచన సమితిని ముందుగా తీసుకుపోతున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా చట్టసభలలో రిజర్వేషన్ లక్ష్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉన్నది. 75 సంవత్సరాలుగా బీసీలను అనేక రకాలుగా అన్యాయానికి గురి చేస్తూ, యెన్నో విధాలుగా అణిచివేస్తున్నటువంటి ఈ పాలకుల మీద ఒక ప్రత్యేక ఉద్యమాన్ని ఉధృతంగా తీసుకురావాల్సిన అవసరం ఉందని అందుకు అన్ని బీసీ సంఘాలను ఐక్యం చేయాల్సిన బాధ్యత ఉన్నదని, ముఖ్యంగా బీసీ కుల సంఘాలు ఎవరికి వారుగా చైతన్యమై అందరూ కలిసికట్టుగా ఉద్యమిస్తే తప్ప చట్టసభలలో రిజర్వేషన్లు సాధ్యం కావని ఈ సందర్భంగా గుండు వెంకటేశ్వర్లు తెలియజేసినారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఏ బీసీ ఉద్యమానికైనా తెలంగాణ బెస్త సేవా సంఘం తరపున మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలియజేసినారు.

# పని తీరు మారకపోతే చర్యలు తప్పవు కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట జూలై 24:పనితీరు మారకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు.జిల్లాలో మహిళా సంఘాల కార్యకలాపాలు, స్వయం సహాయక సంఘాల పనితీరు, నిధుల వినియోగం, ఎన్‌పీఏలు లేకుండా నిర్వహణ వంటి అన్ని అంశాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అయితే ప్రస్తుతం జిల్లాలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పని తీరు మెరుగు పరచుకోకపోతే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రియాంక హెచ్చరించారు.శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలో గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏపీఎంలు, సీ సీ లు, ఎంఎంఎస్ ఓ బీ లు, జెడ్ ఎంఎస్ ఓ బీ లతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ( సోషల్ మొబైలైజేషన్) నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఏపీఎంలు, సీసీలతో ప్రతి సమావేశంలో సానుకూలంగా మాట్లాడినా, ఇంకా పనితీరులో గణనీయమైన మెరుగుదల కనిపించడం లేదన్నారు. జిల్లాలో ఐబీ కార్యకలాపాల పనితీరు రాష్ట్రంలో చివరి స్థానంలో ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు.గ్రూపుల్లో చేరాల్సిన అర్హుల జాబితా ఉన్నప్పటికీ, కొత్త స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. అలాగే వృద్ధుల నమోదు విషయంలో కూడా జిల్లా లక్ష్యానికి చాలా వెనుకబడి ఉందని తెలిపారు.ఒక వారంలోనే పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని, ఏపీఎంలు, సీసీలకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు చెప్పారు. ఇకపై నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రతి సమావేశంలో హెచ్చరికలు ఇవ్వాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు.కొంతమందిలో "ఏళ్లుగా ఇదే విధంగాపనిచేస్తున్నాం, ఏం చేసినా ఇదే పరిస్థితి" అనే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందనివిమర్శించారు. ఆ ధోరణిని వెంటనే మార్చుకుని బాధ్యతాయు తంగా పనిచేయాలని సూచించారు. పనితీరు మెరుగుపడకపోతే ఆ పదవిలో కొనసాగడం వల్ల జిల్లాకు ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు.ఒక సీసీ ఉండటం వల్ల అదనంగా ఎన్ని సంఘాలు ఏర్పడ్డాయి, ఎంతమందిని సభ్యులుగా చేర్చారు, ఎంత నిధులు సమీకరించా రు వంటి ఫలితాలు కనిపిం చాలని అన్నారు. ఒక కొత్త సంఘం ఏర్పాటు చేసిన తర్వాత శిక్షణలు, బ్యాంకు ఖాతాల ప్రారంభం, ఇతర ప్రక్రియలు పూర్తి కావడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుందని, అందువల్ల ఈ పనులను గత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాల్సి ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త ఆర్థిక సంవత్సరంలోకి వచ్చిన తర్వాత కూడా జిల్లా వెనుకబడటం ఆందోళనకలిగిస్తోందన్నారు.ఈ సందర్భంగా పీడీ డీఆర్‌డీఏకు సూచనలు చేస్తూ, తాము మాత్రమే పనిచేయడం కాకుండా కిందిస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశిం చారు. ముఖ్యంగా డీపీఎం లు, ఏపీఎంలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే వారిపైనే ముందుగా చర్య లు తీసుకుంటామని హెచ్చ రించారు.ఇకపై జరిగే ప్రతి సమీక్ష సమావేశానికి పీడీ, డీపీఎం, ఏపీఎం ముగ్గురూ తప్పనిసరిగా హాజరు కావాలని, వారితోనే నేరుగా సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ప్రతి అధికారి తమ పనితీరు, సాధించిన లక్ష్యాలపై స్పష్టమైన వివ రాలు ఇవ్వాలని ఆదేశిం చారు.అదేవిధంగా, ప్రస్తుత పనితీరులో మార్పు రాక పోతే కనీసం ఒక సీసీపై, అవసరమైతే ఏపీఎంలపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని స్పష్టం చేశారు.ఏపీఎంలు, సీసీలు తమ పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తాను జిల్లాకు వచ్చి రెండు నెలలు మాత్రమే అయిన ప్పటికీ జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఏర్పడిం దని, అయితే ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధికారులు ఇంకా ఎందుకు లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.స్వయం సహా యక సంఘాల ఏర్పాటు, బ్యాంక్ లింకేజీ, ఎన్‌పీఏల తగ్గింపు, సంస్థాగత నిర్మాణం వంటి అన్ని కార్యకలాపాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి సీసీ పనితీరును ఎక్స్ ఎల్ షీట్ రూపంలో నమోదు చేసి, ప్రస్తుత స్థితి, లక్ష్యాలు, సాధించిన పురోగతిని వివరాలతో సమర్పించా లని ఆదేశించారు. నేటి పనితీరు నివేదికను వెంట నే సమర్పించడంతో పాటు, మరో 15 రోజుల తర్వాత అదే నమూనాలో పురోగతి నివేదిక ఇవ్వాలని సూచిం చారు.జిల్లా అన్ని కీలక సూచికల్లో చివరి స్థానంలో ఉండటం ఆందోళనకరమని పేర్కొంటూ, ఇకపై ప్రతి అధికారి పనితీరు కంప్యూ టరైజ్డ్ విధానంలో సమీక్షి స్తామని తెలిపారు. ఎవరు లక్ష్యాలను చేరుకోలేకపో తున్నారో క్షణాల్లో గుర్తించే విధంగా వ్యవస్థను రూపొం దించాలని డీఆర్‌డీఏ ను ఆదేశించారు.పనితీరు సరిగా లేని అధికారులు, సిబ్బందిపై ముందస్తు నోటీ సులు ఇవ్వకుండా నేరుగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమై తే వారికి బదులుగా ఇతర అధికారులనుఇన్‌చార్జీలుగా నియమిస్తామని స్పష్టం చేశారు. ఇకపై మండలాల వారీగా కారణాలు వినే పరిస్థితి ఉండదని, ఫలితా లే ప్రమాణంగా తీసుకుంటా మని చెప్పారు.ప్రతి మండ లంలో ఎన్‌పీఏలను తగ్గిం చేందుకు ప్రత్యేక కార్యాచ రణ రూపొందించాలని, మహిళలు చేపట్టగలిగే ఆదాయోపాధి కార్యక్ర మాలను గుర్తించి ప్రోత్స హించాలని సూచించారు. ప్రతి రోజు నిన్నటి కంటే మెరుగైన ఫలితాలు సాధిం చే దిశగా అధికారులు పనిచేయాలని, ఒకే స్థాయిలో ఉండిపోవడం సరైన విధానం కాదన్నారు.ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం పలు పథకాలు అమలు చేస్తోం దని, భవనాల నిర్మాణా లకు కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ఇంకా మంజూరు చేయాల్సిన భవనాలను వెంటనే ఆమోదిస్తామని చెప్పారు. నిధుల కొరత లేదని, పనులు ఎంత త్వరగా పూర్తిచేసి బిల్లులు సమర్పిస్తే అంత త్వరగా తదుపరి విడత నిధులు విడుదల అవుతాయని వివరించారు. పనులు ఆలస్యం చేస్తే నిధుల విడుదల కూడా ఆలస్యమై, తదుపరి ఆర్థిక సంవత్స రానికి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.మహిళా సంఘాల భవనాల నిర్మాణ పురోగతిని కూడా అధికా రులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ శాఖ, సర్పంచ్ లేదా ఇతర ఏజెన్సీ ఎవరు నిర్మించినా, చివరకు వాటిని వినియోగించేది మహిళా సంఘాలేనని, అందువల్ల భవనాలను త్వరగా పూర్తి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధు ల వినియోగంపై కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. గతంలో నిధుల విడుదలలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి పెండింగ్ నిధుల సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనా లకు సంబంధించిన కొద్ది పనులు మినహా మిగిలిన వాటికి నిధులు విడుదల య్యాయని, మిగిలిన వాటికి కూడా త్వరలోనే నిధులు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఈ విషయాలను క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, సంబంధిత అధికారులకు వివరించి అపోహలను తొలగించాలని సూచించా రు. అన్ని శాఖలు సమ న్వయంతో పనిచేస్తేనే జిల్లాను రాష్ట్రంలో ముందం జలో నిలపడం సాధ్యమవు తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీ ఆర్డీ ఏ వెంకట్ రాములు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి పాల్గొన్నారు.

## అరుతడి పంటలతోనే వర్షాభావాన్ని ఎదుర్కోవాలి: మండల ప్రత్యేకాధికారి మల్లయ్య



తొగుట, జూలై 24( లోకల్ గైడ్): ఎల్‌నీనో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే అరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తొగుట మండల ప్రత్యేకాధికారి మల్లయ్య పిలుపునిచ్చారు.మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, వాతావరణ మార్పుల నేపథ్యంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, రైతులు వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా జొన్న, సజ్జ, రాగి, పెసర, మినుము, కంది, వేరుశెనగ, నువ్వులు, పత్తి వంటి అరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.బి.వి. రామ్‌జీ పథకం ద్వారా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు, వ్యవసాయ కుంటలు, వరద నీటి కట్టడాలు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే వర్షాభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చున్నారు.సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ మాట్లాడుతూ, కోతుల బెడద కారణంగా అరుతడి పంటల సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు కిట్లు పంపిణీ చేసి సన్మానించారు. తొలిసారిగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ఎంపీడీఓ నర్సింహారెడ్డిని సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ గ్రామసభలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి, మండల స్థాయి అధికారులు మోహన్, నర్సింహారెడ్డి, విష్ణు, పశువైద్యురాలు వెన్నెల, ఉప సర్పంచ్ లింగం, పంచాయతీ కార్యదర్శి రవీందర్, గ్రామ పంచాయతీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'క్యాచ్ ది రైన్'పై ప్రజల్లో అవగాహన పెంపు -- ప్రతి ఇంటిలో వర్షపు నీటి ఇంకుడు గుంతల ఏర్పాటు చేయాలని పిలుపు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. వర్షపు నీటిని వృథా కాకుండా సంరక్షించి, భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన " క్యాచ్ ది రైన్ -- ఫాల్స్ , వెన్ ఇట్ ఫాల్స్ " కార్యక్రమంలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి."వర్షం ఎక్కడ పడితే అక్కడే, ఎప్పుడు పడితే అప్పుడే ఒడిసిపట్టాలి" అనే సందేశంతో పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటిని డ్రైన్ల ద్వారా వృథాగా వెళ్లనీయకుండా, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించవచ్చని ప్రజలకు వివరించారు. వర్షపు నీటిని రీచార్జ్ చేయడం, నిల్వ చేయడం, అవసరానికి అనుగుణంగా పునర్వినియోగం చేసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళా పొదుపు సంఘ సభ్యులు, ప్రజలు, ఇంటి యజమానులు ప్రతి ఇంటిలో స్థలాన్ని బట్టి వర్షపు నీటి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే మెప్మా రిసోర్స్ పర్సన్స్ తమ పరిధిలోని ప్రతి కాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించి, ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రోత్సహించాలని కోరారు. శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు 04వ డివిజన్ రామ్ నగర్, 06వ డివిజన్ ఎ. ఆర్. నగర్ , 11వ డివిజన్ మామిళ్ల గూడెం మరియు 39వ డివిజన్ గాంధీ నగర్ ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో వర్షపు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, భూగర్భ జలాల పరిరక్షణ అవసరం, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో కూడా నగరంలోని అన్ని డివిజన్లలో ఇదే తరహా అవగాహన కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

## సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం.

ప్రభుత్వ విప్ ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ అమలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ వో ల పై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి .

కష్టపడి పనిచేస్తున్న బిఎల్ఓల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సుభాష్ విగ్రహం దగ్గర నిరసన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ రైడ్. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఎల్వోలు డ్యూటీలు చేయరని ,వారికి కూర్చున్న ,నిద్రపోయిన వేతనం అకౌంట్ లో వచ్చి పడుతుందని అవహేళన చేస్తూ బహిరంగ సభలో మాట్లాడడం బాధాకరం, ఆ వ్యాఖలను వెనక్కు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిఎల్వోల పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కు నిరసనగా నల్లగొండ పట్టణంలో ని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఏ లకు ఉత్తేజమైన స్పీచ్ ఇవ్వాలనుకుంటే ఇవ్వండి కానీ బి ఎల్ ఓ లను బలి పశువులుగా చేస్తూ పనిచేసే వారి పైన అవాకులు చవాకులు విసురుతూ చలోక్తులు మాట్లాడడం ఒక బాధ్యత హితమైన స్థాయిలో ఉన్న వారికి ఇది ఎంత మాత్రం తగదని అన్నారు 84% వరకు ఓట్ల ప్రక్షాళన బిఎల్వోలు చేయకుండా మరి ఎవరు చేశారు? సీఎం సభలో ప్రస్తావించి ఉంటే బాగుండేది... పని చేసే వారిని ప్రోత్సహించకుండా నిరాస పరచడం, నిండు సభలో నిందలు వేయడం ఎంతవరకు సమంజసం? కనీస వేతనాలు లేకుండా గౌరవ వేతనాలతో పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ, ఆర్పి ,వివో ఏ లకు ఎలాంటి అదనపు వేతనం చెల్లించకుండా బి ఎల్ ఓ లు గా అదనపు పని చేయించుకుంటు మూడవ తేదీ బ్యాంకులో వేతనాలు పడుతున్నాయి అనడం అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల మొత్తం కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత వర్కింగ్ ప్రెసిడెంట్ కే.సునంద.పాదూరి లక్ష్మి మనిరూప. యాదమ్మ. జి కృపావతి. కే. సరోజ. రేణుక. రాసిన అరుంధతి. అనిత. పల్లవి. విజయ్ కుమారి. జి పద్మ.తదితరులు పాల్గొన్నారు.అవుట రవీందర్ జిల్లా వర్కింగ్ సెక్రటరీతెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ

## సూర్జిత్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ వెంటనే పూర్తి చేయాలి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కారు ఉపేందర్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై24(లోకల్ గైడ్ న్యూస్):31వ డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతంలోని సుర్జిత్ నగర్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా న్యూ శాయంపేటలో సర్వే నిర్వహించారు, ఈ సర్వేలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు కారు ఉపేందర్ మాట్లాడుతూ కాలనీకి రోడ్లు డ్రైనేజీ మంజూరై పనులు ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్ కేవలం మట్టి మాత్రమే పోసి వదిలేయడం పని పూర్తి చేయకపోవడం వలన కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వర్షాకాలం లో డాక్టర్స్ కాలనీ, మిగతా ప్రాంతాల నుండి వర్షపు నీరు లోతట్టు ప్రాంతంగా ఉన్న కాలనీలోకి రావడం వలన ఇండ్లలోకి నీళ్లు వచ్చి నిత్యవసర సరుకులు వస్తువులు తడిసిపోయి కాలనీ ప్రజలకు ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతుందని రోడ్లు, డ్రైనేజీ పూర్తయితే తమ కష్టాలు తీరుతాయని ఎంతో ఆశపడ్డ కాలనీవాసులకు తీవ్ర నిరాశ ఎదురైందని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు పూర్తికాక మళ్ళీ ప్రజలు నష్టపోయే పరిస్థితి ఉందని సంబంధిత అధికారులు సమీక్షించి కాలనీలో రోడ్లు డ్రైనేజీలు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని,అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, యువకులకు ప్రభుత్వ రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని,వర్షాకాల ప్రారంభంలో ప్రజలు రోగాల బారిన పడకుండా దోమల మందు కొట్టించి, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనిచో కాలనీవాసులందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వేలో పార్టీ నాయకులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కురుకు రంజిత్ పార్టీ శాఖ కార్యదర్శులు ధర్నా ప్రభాకర్ వంగ సదానందం, ఎండి షర్బుద్దన్, లాసాని గోపాల్, అచ్చునురి ఐలయ్య, ఎర్ర అంజమ్మ, కోర్ర బేబీ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పూర్తి చేయాలి - వై విక్రమ్



లోకల్ గైడ్. ఖమ్మంఒకవైపు వున్న ఒక బిల్డింగ్ జోలికి ఎందుకు పోవడం లేదో ప్రజలకు చెప్పాలి..నిత్యం వేలాదిమంది ప్రయాణించే పాత మున్సిపల్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్ విస్తరణ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందో నగర ప్రజలకు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ కమిషనర్ సమాధానం చెప్పాలి అని జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. జూవీ పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తరణ రోడ్ పనులను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ రైల్ స్టేషన్ రహదారి విస్తరణ పనులు ఒకవైపు పూర్తి చేశారు అని రెండవ వైపు విస్తరణ పనులు ఎందుకు జరగటం లేదు అని ప్రశ్నించారు. రోడ్ మీద జీవనోపాధి కోసం చిరు వ్యాపారులు వ్యాపారం చేస్తే వెంటనే కార్పొరేషన్ అధికారులు రాత్రి కి రాత్రే తొలిగిస్తారు అని మరి రైల్వే స్టేషన్ రోడ్ లో విస్తరణ కు అడ్డుగా వున్న కొన్ని భవనాలు జోలికి ఎందుకు పోవడం లేదు అని ప్రశ్నించారు. రోడ్ వెడల్పు విస్తరణ కోసం పలు చిన్న దుకాణాలు తొలగించి ఒకవైపు రోడ్ విస్తరణ చేశారు అని రెండవ వైపు రోడ్ విస్తరణ కు అడ్డుగా ఉన్న ఒక ప్రజా ప్రతినిధి బిల్డింగ్ జోలికి అధికారులు పోవడం లేదు అని ఆరోపించారు. సినిమా హాల్ కు సంబంధించిన భవనంలో వున్న దుకాణాలు అధికారులు తొలగించలేక పోతున్నారు అని ఆరోపించారు. నిత్యం పలు రైళ్లు నుంచి రోజూ వేలాది మంది ప్రయాణికులతో ఈ రోడ్ బాగా రద్దీగా వుంటుంది అని దిని వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యే అవకాశాలు రోజూ వుంటున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ కమిషనర్ ఈ రోడ్ విస్తరణ పై దృష్టి సారించి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు హీూ జబ్బర్, షాఖ మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనువాసురావు నాయకులు షాఖ నాగులు మీరా, ఉపేంద్ర , షాఖ బేగం, కూరపాటి శ్రీను, షాఖ ఇమామ్, యర్రా రంజిత్, జె వెంకన్న బాబు, వెంకటాద్రి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆందోళన.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త ఆందోళన నిర్వహించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి పిలుపు ఇచ్చారు. శుక్రవారం దేవరకొండ లో జరిగిన సిపిఐ దేవరకొండ నియోజక వర్గ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ జాతీయ పార్టీ నిర్ణయించింది మార్పు నినాదంతో నేడు దేశం తీవ్రమైన రాజకీయ ఆర్థిక సామాజిక సంక్షోభం గుండా పయనిస్తుంది ఒకవైపు నిరుద్యోగం ,ధరల పెరుగుదల నీట్ ప్రశ్న పత్రాలు లీకేజీ ,వ్యవసాయ సంక్షోభం ఆర్థిక అసమానతలు జీవనోపాధి సమస్య నిరంతరం పెరుగుతున్నాయని ఆరోపించారు.మరోవైపు ప్రజాసామ్యా సంస్థలను స్వయం ప్రతిపత్తి విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారింది .ప్రభుత్వం అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని గొప్పగా చెప్పుకుంటుంది. వాస్తవంగా అభివృద్ధి పలాలు సమాజంలో మెజార్టీ ప్రజలకు చేరడం లేదు ఆర్థిక అభివృద్ధి ఫలాలు కొన్ని వర్గాలకే పరిమితము అవుతున్నాయి ఆర్థిక వైఫల్యాలతో పాటు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా నిరంతరం ఒత్తిడికి గురవుతుంది పార్లమెంటు సామర్థ్యం క్షీనిస్తుంది రాజ్యాంగ సంస్థల నిష్పక్షపాత ప్రశ్నర్థకంగా మారింది. ప్రజాస్వామ్య హక్కులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయి సమాజంలో మతపరమైన విభజన ప్రోత్సహిస్తున్నారు ఈ దోరణల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారింది.సమస్యల చుట్టూ విస్తృత ప్రచారం ప్రజా చైతన్యం ఉమ్మడి పోరాటం ఆవశ్యకత గతం కంటే ఎక్కువ పెరుగుతుంది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి రాజ్యాంగ విలువలు కాపాడడానికి సామాజిక న్యాయం లౌకికవాదం ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రజల పక్షాన ప సిపిఐ తన రాజకీయ సందేశాన్ని నేరుగా ప్రజలను తీసుకెళ్లి ప్రజాపోరాటం విస్తృత పరచాలని అన్నారు. ఈ మేరకు ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు ప్రచార యాత్రలు జయప్రదం చేయాలని ఆయన కోరారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, రైతాంగం అప్పుల ఊబిలో కూరూకపోయి సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు .వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర లేక వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని యువతకు సరైన ఉపాధి లేక వలస కూలీలుగా మారుతున్నారని ,రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు.నిరుద్యోగ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన అన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశం మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అధ్యక్షతన జరిగిగా సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మైనుద్దీన్ దేప సుదర్శన్ రెడ్డి ,ఎస్ కనకాచారి,ఉప్పునూతల వెంకటయ్య ,పోలే వెంకటయ్య నూనె రామస్వామి వలమల్ల ఆంజనేయులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి , జయరాములు బొమ్మ రామాంజనేయులు బి శైలేష్ వై పాండురంగారెడ్డి ,వెంకట రాములు నూనె వెంకటేశ్వర్లు శేఖరాచారి చరణ్ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 24 : ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షబావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని అన్నారు. కందులు, పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు జిల్లా అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని అదేశించారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి -- సింగరేణిలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యార్థులపై లాఠీచార్జిని ఖండించిన సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు -- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలని కేంద్రానికి హెచ్చరిక




ఖమ్మం జిల్లా,కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్ , జూలై 24:నీట్ పేపర్ లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువత, నిరుద్యోగులపై జరిగిన లాఠీచార్జిని ఖండిస్తూ సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సింగరేణి మండల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్, నిరసన ప్రదర్శన విజయవంతమైంది.కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వినయ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పృథ్వి మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష అక్రమాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నవీన్, వెంకీతో పాటు సీపీఎం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను వెంటనే ప్రతిష్ఠించాలి: ఏఐఎఫ్ బీ



పెద్దపల్లి , జూలై24: (లోకల్ గైడ్ )మున్సిపల్ కార్యాలయంలోని స్టోర్‌రూమ్‌లో కొంతకాలంగా వినియోగం లేకుండా ఉన్న పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను తక్షణమే పట్టణంలోని జెండా చౌరస్తాలో అనువైన స్థలంలో ప్రతిష్ఠించి ఆవిష్కరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐఎఫ్ బీ టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారి గౌరవార్థం ప్రజాధనంతో రూపొందించిన విగ్రహాలు స్టోర్‌రూమ్‌లో దుమ్ము పట్టేలా ఉండటం బాధాకరమన్నారు. కార్మికుల సేవలకు తగిన గుర్తింపుగా ఆ విగ్రహాలను ప్రజలకు కనిపించేలా జెండా చౌరస్తాలో ఏర్పాటు చేసి అధికారికంగా ప్రారంభించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గౌరవించేలా మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని విగ్రహ ప్రతిష్ఠాపన, ఆవిష్కరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ బీ టౌన్ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, "పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అహర్నిశలు శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల గౌరవార్థం రూపొందించిన విగ్రహాలను ప్రారంభించకుండా స్టోర్‌రూమ్‌లో ఉంచడం సమంజసం కాదు. వాటిని తక్షణమే ప్రతిష్ఠించి కార్మికులకు తగిన గౌరవం కల్పించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ కి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండలో విద్యాసంస్థల బంద్ .....




**లోకల్ గైడ్ తెలంగాణ నాగార్జునసాగర్/ నందికొండ/జూలై 24 :- దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అవకతవకలకు, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నందికొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల వద్దకు చేరుకుని యాజమాన్యాలకు నచ్చజెప్పి తరగతులను నిలిపివేశారు, విద్యార్థులు అధ్యాపకులు విద్యా సంస్థలను మూసివేసి బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని, విద్యార్థుల భవిష్యత్తో ఆడుకుంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ను వెంటనే రద్దు చేయాలి, పేపర్ లీకేజ్ కి కారకులైన ప్రధాన సూత్రధారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి, ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధితులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల కష్టాన్ని కేంద్ర ప్రభుత్వ అలసత్వం నీరుగార్చిందని విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**

## సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షికంగా తనిఖీ చేసిన డీసీపీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 24 (లోకల్ గైడ్ తెలంగాణ)రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,ఐపీఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న డీసీపీ పోలీసు గౌరవ



వందనాన్ని స్వీకరించారు. అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు.గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ తనిఖీ చేస్తూ,సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు.సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ఆదేశించారు.ప్రతి నేర వారికి సంబంధించిన తాజా సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంతో స్వాగతించి,వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించేలా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంచేలా క్రమశిక్షణతో, పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ నేరాలు,వివిధ సామాజిక అంశాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గ్రామాల్లో వివరించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు.అనంతరం డీసీపీ పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు,సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ కి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండలో విద్యాసంస్థల బంద్ .....




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అవకతవకలకు, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నందికొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల వద్దకు చేరుకుని యాజమాన్యాలకు నచ్చజెప్పి తరగతులను నిలిపివేశారు, విద్యార్థులు అధ్యాపకులు విద్యా సంస్థలను మూసివేసి బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని, విద్యార్థుల భవిష్యత్తో ఆడుకుంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ను వెంటనే రద్దు చేయాలి, పేపర్ లీకేజ్ కి కారకులైన ప్రధాన సూత్రధారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి, ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధితులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల కష్టాన్ని కేంద్ర ప్రభుత్వ అలసత్వం నీరుగార్చిందని విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే భర్తరాఫ్ చేయాలి.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుశిగిరిపు రజినీకాంత్




పెద్దపల్లి,జూలై,23:( లోకల్ గైడ్ )భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ కు పిలుపునివ్వడం జరిగింది ఈ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కళాశాల బందును ఎస్ఎఫ్ఐ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శిగిరిపు రజినీకాంత్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా నీట్ విద్యార్థులు యువకులు అందరూ కలిసి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం విద్యార్థులతో చర్చలు చేయకుండా విద్యార్థులతో మాట్లాడకుండా జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల పై కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను పెట్టి పోలీసు డ్రెస్ లో ఉన్న నకిలీ పోలీసులను రౌడీ లాగా గూండాలను పెట్టి విద్యార్థుల పైన టియర్ గ్యాస్ ను లాఠీ ఛార్జ్ ను వాటర్ కెనాన్ ను ఉపయోగించి అక్రమంగా విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసి విద్యార్థుల తలలు,కాళ్ళు,చేతులు విరగ్గొట్టి అమ్మాయిలని చూడకుండా వాళ్ళ దుస్తులను చింపి అవమానించి విద్యార్థులపై ఈ కేంద్ర ప్రభుత్వం ఘోరమైన పద్ధతుల్లో విద్యార్థులపై దాడులను చేసింది ఈ దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాల్సింది పోయి విద్యార్థుల పైన దాడులు చేయడం దారుణం అని మండిపడ్డారు ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈరోజు ఈ దేశంలో 22 లక్షల మంది విద్యార్థులు రోడ్ల పైకి వచ్చారు మరియు 23 మంది నీట్ విద్యార్థులు చనిపోయారు అయినప్పటికీ ఈ కేంద్ర ప్రభుత్వం సోయి లేకుండా మౌనంగా ఉండడం ఏంటి అని ఈ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కనీసం పార్లమెంట్ సమావేశాల్లో కూడా నీట్ విద్యార్థుల భవిష్యత్తు ను గురించి చర్చ చేయకపోవడం సరైన పద్ధతి కాదు అని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోని దిగి రావాలని వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరాఫ్ చేయాలని లేని పక్షంలో ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ఉన్న విద్యార్థులను యువకులను నిరుద్యోగులను అందరిని కలుపుకొని భవిష్యత్తు ఉద్యమాలకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లా ప్రశాంత్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, ఎస్ఎఫ్ఐ నాయకులు గంప నరేష్, రాజ్ కుమార్, బాలాజీ, అభిలాష్, నవీన్, రాజు, అనిల్, రాహుల్ తదితరులు పాల్గొన్నా

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం.. 68 మందికి రూ.5.61 లక్షల జరిమానా

సిద్దిపేట, జూలై 24(లోకల్ గైడ్): సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మొత్తం 68 మందిపై చర్యలు తీసుకున్నారు. వీరికి కోర్టు రూ.5,61,500 జరిమానా విధించింది.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చెట్టుకింది మత్యం రాజు ఆధ్వర్యంలో ఇటీవల పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో 37 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, బ్రెత్ అనలైజర్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. వీరిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా రూ.4,06,500 జరిమానా విధించారు.అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 31 మందికి రూ.1,55,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చెట్టుకింది మత్యం రాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఒక్కొక్కరికి రూ.5,000 జరిమానా విధించబడుతుందని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## బ్యాంకుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి




నారాయణపేట జూలై 24:బ్యాంకులకు లావాదే వీల కోసం వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండి మోస గాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నారాయణపేట రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి సూచించారు.నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకొండ గ్రామంలోని ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల వద్ద నగదు లావాదేవీలు నిర్వహించే సమయంలో అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, డబ్బులు లెక్కపెట్టడం, బ్యాగులు మోయడం లేదా నగదు మార్పి ఇస్తామని చెప్పే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో నగదు తీసు కెళ్తున్న వారు వీలైతే కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తిని వెంట తీసుకెళ్లాలని, నగదును బహిరంగంగా ప్రదర్శించ కుండా జాగ్రత్తగా భద్రపరచు కోవాలని సూచించారు.బ్యాంకు అధికారులు, పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. ఇలాంటి మోసపూరిత కాల్స్, సందేశాలు లేదా లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరా లకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే ఎన్‌సీఆర్‌పీ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు.ప్రజల సహకారం తోనే నేరాలను సమర్థవం తంగా అరికట్టడం సాధ్య మవుతుందన్నారు. అప్రమ త్తతే మోసాల నివారణకు ఉత్తమ మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెట్ల పొదలతో ప్రమాదకరంగా రహదారి సర్పంచ్ రాఘునాథ్ రెడ్డి



నారాయణ పేట జూలై 24:మాగనూర్ మండలంలోని వడ్వట్ గేట్ నుండి మంది పల్ గ్రామం వరకు వెళ్లే రహదారిపై చెట్ల కొమ్మలు, పొదలు రహదారిపైకి విస్తరించడంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ ల సంఘం ఉపా ధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నా రు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల కొమ్మలు రహదారిపైకి వంగి ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందని .ముఖ్యంగా వర్షాకాలంలో చెట్ల కొమ్మలు మరింత కిందకు వంగి రాకపోకలకు ఆటంకంగా మారుతున్నా యని అన్నారు.దాంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై విస్తరించిన చెట్ల కొమ్మలు, పొదలను తొలగించి ప్రయాణికులకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని కోరారు.

## నీట్ పేపర్ లీక్ పై కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులను ఖండించిన కాంగ్రెస్ నేతలు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై24(లోకల్ గైడ్ న్యూస్):దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ పేపర్ లీక్ వ్యవహారాన్ని నిరసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కాజీపేట చౌరస్తాలో శుక్రవారం రోజు కాజీపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అలాగే నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి పిలుపు మేరకు నిర్వహించారు. "విద్యార్థుల పక్షాన మేమున్నాం" అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పూర్తిగా కోల్పోయిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శించారు. వరుసగా పరీక్షా పత్రాల లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల కష్టాన్ని, వారి కలలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, వెంటనే నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరసన అనంతరం రాస్తారోకో చేపట్టిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని కాజీపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కాజీపేట సీఐ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పోలీసులు తరలించారు.ఈ కార్యక్రమంలో 62, 63, 47 డివిజన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, డా. శ్రవణ్, దొంగల కుమారస్వామి, సీనల్ లారెన్స్, షేక్ అజ్జర్, షబ్బీర్ (తబ్బు), తమ్మడి మనోహర్, మధు, మాద్దాల జయకర్, బిల్ల రాజ్‌కుమార్, పోగుల శ్రీనివాస్, మంతుర్తి బొందాల్లు, శివరాం, రవికిరణ్, సుంచు ప్రవీణ్, ప్రశాంత్, రజియా, కొండ శివ, జై రావు, ఎండి షఫీ (మైనారిటీ అసెంబ్లీ సెక్రటరీ), బొద్దు రామ్, గాలి శ్రీను, మాతంగి స్వామి, దార్ల రాజ్‌కుమార్, గోరుకటి రవి, గుగ్గిళ్ల అనిల్, శ్రీనుతో పాటు కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత,నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ హోటల్ యమ్మి ముందుకు సాగాలి

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

యమ్మీ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పోలేపల్లి వద్ద మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన హోటల్ యమ్మి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.అనంతరం హోటల్‌ను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,హోటల్ యమ్మి పరిశుభ్రత,నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఆకాంక్షించారు. మంచి సేవలు,నాణ్యమైన ఆహారం అందిస్తే ప్రజల ఆదరణ తప్పకుండా లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం బీఆర్ఎస్ యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ-చౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం లో సాయి నాధుడికి కొత్త నోటులతో అలంకరణ , పూర్ణాహుతి , అన్నంతో అభిషేకం , సుదర్శన్ హోమం , పంచమృతంతో అభిషేకలు



లోకల్ గైడ్. ఖమ్మం: ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో బాబా వారికి అన్నంతో అభిషేకం మరియు కనకాభిషేకం , చండీ హోమం జరిగింది . అదేవిధంగా బాబా వారి మందిరంలో గత నాలుగు రోజులుగా లక్ష్మీ గణపతి హోమం , ఆంజనేయ హోమం , సుదర్శన్ హోమం లు జరిగాయి . చివరి హోమం చండీ హోమం మరియు పూర్ణాహుతి జరిగింది . 108 యజ్ఞ కలశాలతో పంచమృతంతో అభిషేకలు జరిగింది . బాబా వారిని కొత్త నోటులతో అలంకరించారు . ఈ కార్యక్రమానికి షిరిడి సాయి మందిరం చైర్మన్ శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ శ్రీ అరవపల్లి నిరంజన్ , పొట్టి ప్రసాద్ , కురువెళ్ల జగన్మోహన్రావు , కాకరపర్తి సూర్యనారాయణ , వేములపల్లి శ్రీనివాసరావు , వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , కుసుమ శ్రీనివాసరావు , హనుమంతరావు , నూనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## సిద్ధిపేట అభివృద్ధి పనులకు వేగం పెంచాలి.. మున్సిపల్ అధికారులకు హరీష్ రావు దిశానిర్దేశం



సిద్ధిపేట, జూలై 24( లోకల్ గైడ్): సిద్ధిపేట పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన మున్సిపల్ సేవలు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో నాలుగు అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్క ఏఈ మాత్రమే విధులు నిర్వహించడం, ఒక్క సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తోనే పారిశుధ్య నిర్వహణ కొనసాగడం ఆందోళనకరమన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీని ఫోన్‌లో కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించి, టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.నర్సాపూర్, ఎర్రచెరువు అభివృద్ధి పనులు, ఎల్లమ్మగుడి, విక్టరీ చౌరస్తా, నర్సాపూర్ జంక్షన్‌ల అభివృద్ధి, కోమటి చెరువు ప్రవేశ ద్వారం, పార్కు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్మిస్తున్న నాలుగు తాగునీటి నిల్వ ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మున్సిపల్ సేవలను పారదర్శకంగా, సమన్వయంతో అందించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, డీఈ, ఏఈలు, మేనేజర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ క్యాబినెట్ హోదాలో వనపర్తికి తెచ్చిన జీవోలు ఎన్ని..! అభివృద్ధి ఎంత.!?

--- రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ హాయంలో ఎమ్మెల్యే తెచ్చిన జీవోలతో పురోగాభివృద్ధి .



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 24 : గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా పని చేసిన నిరంజన్ రెడ్డి జీఓలకే పరిమితమై అభివృద్ధిని విస్మరించారని, రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే మేఘారెడ్డి జీఓలతో పాటు నిధులు మంజూరు చేయించి పనులు చేయంచడం జరుగుతుందని శుక్ర వారం వనపర్తి ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేశారు. అభివృద్ధి అంటే కేవలం శిలాపాలకాలతో, జీవోలతో కాలయాపన చేసి భూతద్దం లో అభివృద్ధిని చూపించారని విమర్శించారు. కేవలం 30 నెలల అనతి కాలంలోనే సుమారుగా రూ: 2వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు తెచ్చి వాటి నిర్మాణాలు చేపట్టి వనపర్తి అభివృద్ధినీ పరుగులు పెట్టించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఒక జిల్లాకు కావాల్సిన మౌలిక అంశాలలో భాగంగా వచ్చిన కలెక్టర్, ఎస్పీ ఆఫీసు చూపించి వనపర్తి చుట్టు సుందరీకర్ణ పేరుతో కమిషన్ లు దొబ్బి తిని శిలాఫలకాలతో వనపర్తి ప్రజలను మభ్య పెట్టారని తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నేడు శిలాఫలకాలు, జీవోలతో మభ్యపెట్టకుండా అభివృద్ధి పనులతో వనపర్తి ప్రజానీకానికి అన్ని సౌకర్యాలను అందుబాటులకు తెస్తున్నారని వారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు . వనపర్తి అభివృద్ధి పనులతో పాటు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గత పాలకుల తప్పిదాలకు ఎమ్మెల్యే చెక్ పెట్టారని తెలిపారు. వనపర్తి ప్రజలకు అమరవీరుల స్తూపాన్ని, జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వనపర్తి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత ఎమ్మెల్యే మేఘారెడ్డి కే దక్కిందని వెల్లడించారు. తట్టెడు మట్టి గురించి మాట్లాడే సన్యాసులారా..! పని పాట లేకపోతే తట్ట, బుట్టలు తీసుకుని జరుగుతున్న అభివృద్ధి పనుల్లో మట్టిగంపలు మొయ్యండని ఎద్దేవ చేశారు . గత ప్రభుత్వంలో తట్టెడు మట్టి కాదు కదా ఏకంగా కృష్ణానది మట్టిని చెరబట్టి టన్నులకు, టన్నులు తరలించుకున్న ఆయన చరిత్రను గుర్తుతెచ్చుకోండని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుంచి విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై24(లోకల్ గైడ్ న్యూస్):శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుండి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనుల పురోగతి, పనులు సకాలంలో పూర్తిచేయడం, నాణ్యతా ప్రమాణాలు పాటించడం, యూనిఫామ్ పంపిణీకి అవసరమైన చర్యలపై, కాలానుగుణ పరిస్థితులు, వర్షాలు, వ్యవసాయ పరిస్థితులు, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సేవలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జిడబ్లుఎంసి కమిషనర్ వెంకన్న కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.

## కళాశాలలలో సివిల్ పనులు పూర్తి చేయండి......

ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 24: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంజూరైన నిధులతో త్వరగా సివిల్ పనులను, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం ఇంటర్ విద్యా కార్యాలయంలో జరిగింది. జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ కళాశాలలో ఇతర మరమ్మతులు, ఎలక్ట్రికల్ మరమ్మతులు, అవసరమైన సామాగ్రి కొనుగోలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చునే ఫర్నిచర్ ను మరమ్మతులు చేయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రిన్సిపాల్ లకు, లెక్చరర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు అధ్యాపకులకు కేటాయించిన తేదీలలో హాజరయ్యే విధంగా ప్రిన్సిపల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు అలాగే ఈ విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లను పెంచేందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంకా 10వ తరగతి చదివి కళాశాలల లో చేరని విద్యార్థులను గుర్తించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని సూచించారు .ఇదివరకే అడ్మిషన్లు ఆయిన విద్యార్థుల యు డైసు, ఆధార్ అప్డేట్లు వెంట వెంటనే చేయించాలని ప్రిన్సిపల్ లను కోరారు . ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని అన్నారు. సామాజిక స్పృహ ను పెంపొందించాలని అన్నారు అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్లిప్ టెస్టులతో పాటు నెలవారి పరీక్షలను నిర్వహించి వారి మార్కులను నమోదు చేయాలని, ఫలితాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు విద్యార్థులను గ్రేడుల వారిగా విభజించి ప్రత్యేక శిక్షణను ఇచ్చే విధంగా ఇప్పటినుండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధ్యాపకుల కొరత ఉన్న కళాశాలల్లో వెంటనే అతిథి అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.బోధన బోధనేతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా సిద్దిపేటలో బీఆర్ఎస్‌వీ ఆందోళన.. విద్యార్థి నాయకుల అరెస్ట్



సిద్ధిపేట, జూలై 24(లోకల్ గైడ్): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చీజుజు పరీక్ష పేపర్ లీక్ ఘటనకు నిరసనగా సిద్ధిపేటలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి, నీట్ పేపర్ లీక్‌పై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్న నిరుద్యోగ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీలు, దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తూ విద్యార్థి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద నిరసన చేపట్టగా, పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని విద్యార్థి విభాగం నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులను గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ఉస్మానియా యూనివర్సిటీ సాక్షిగా చుక్కా రామయ్య ఆశీస్సులతో ఏర్పడ్డ తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెక్రటేరియట్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేశవరావు అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ లో కోదండరాం కి, రాములు నాయక్ కి, మోతే శోభన్ రెడ్డి కి మెమొరండం ఇవ్వడం జరిగినది.ఇట్టి మెమొరండంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ సాధనలో వాళ్ళు చేసిన త్యాగం వారు చేసిన పోరాటాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారికి తగిన సహాయం మరియు గుర్తింపు ఇవ్వాలని మెమొరండం ఇవ్వడం జరిగినది. అలాగే అన్ని కార్పొరేషన్లలో ముఖ్యముగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో కేవలం తెలంగాణ ఉద్యమకారులకు మాత్రమే పదవులు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారికి పదవులు ఇస్తే ఊరుకునేది లేదు అని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, పోచంపల్లి రమణ రావు, నారప రాజు రజిని, ఊరే ప్రసాద్ రావు, గూడ రాజేశ్వరరావు, గంప రామారావు శర్మ, గుడా జయరాం, మాజేటి వేణుగోపాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ప్రత్యేక కథనం
# ఇంకా 10 రోజులే... మీ ఓటు హక్కును కాపాడుకోండి

ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే బీఎల్‌వోలకు అందజేయండి.

నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు కోల్పోయే అవకాశం.

ప్రతి ఓటరు భాగస్వామ్యంతోనే సంపూర్ణ ఓటరు జాబితా -- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ (ఎన్నికల అధికారి) సి. నారాయణ రెడ్డి పిలుపు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు.... ఆ ఓటును కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ (జిల్లా ఎన్నికల అధికారి ) సి. నారాయణ రెడ్డి అన్నారు. ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే అత్యంత కీలకమైన ప్రక్రియ ఎన్నికలు, ఆ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే అర్హుడైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం తప్పనిసరి అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ( సర్ ) కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం కొత్త ఓటర్లను నమోదు చేయడమే కాకుండా ఓటరు జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకమైనదిగా, తప్పులులేనిదిగా రూపొందించడం ప్రధానమైందన్నారు. ఈ ప్రక్రియ ఇంకా కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలెవ్వరూ నిర్లక్ష్యం చేయరాదని, 18 ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో)కు అందజేయని ప్రతి ఓటరు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.
ఎన్యూమరేషన్ ఫారం ఎందుకు అంత ముఖ్యమైనది....? ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సవరణలో ప్రతి ఓటరి వివరాలను మరోసారి ధృవీకరిస్తున్నారు. ఓటరు పేరు, చిరునామా, కుటుంబ వివరాలు, ఇతర అవసరమైన సమాచారం సక్రమంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం. ఈ వివరాల ఆధారంగానే తుది ఓటరు జాబితా రూపొందుతుందని అందువల్ల ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారంలో అవసరమైన వివరాలను జాగ్రత్తగా నమోదు చేసి, సంతకం చేసి గడువు ముగిసేలోపు సంబంధిత బీఎల్‌వోకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు.గడువులోగా సమర్పించకపోతే ఏమవుతుంది? నిర్దేశించిన గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని పక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సంబంధిత ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తమ పేరు తొలగించబడే అవకాశం ఉంది. ఒక్కసారి పేరు తొలగించబడితే తరువాత మళ్లీ నమోదు చేసుకోవడానికి అదనపు ప్రక్రియను అనుసరించాల్సి రావచ్చు. అప్పటివరకు జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అందుకే ఈ ప్రక్రియను అత్యంత బాధ్యతతో తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు

### .ఓటు హక్కు... కేవలం హక్కే కాదు, బాధ్యత కూడా....

భారత రాజ్యాంగం ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. ఈ హక్కు ద్వారా ప్రజలు తమ పాలకులను ఎన్నుకుంటారు. మంచి పాలన, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాస్వామ్య బలోపేతం అన్నీ ఓటు ద్వారానే సాధ్యమవుతాయని తెలిపారు. ఒక్కో ఓటు దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని అలాంటి విలువైన హక్కును చిన్న నిర్లక్ష్యం కారణంగా కోల్పోవడం ఎవరికీ మంచిది కాదున్నారు . అందువల్ల ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.న్ కుటుంబ సభ్యులందరూ పరిశీలించండి ఎన్యూమరేషన్ ఫారం కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా కుటుంబ బాధ్యత కూడా. మీ ఇంట్లోని ప్రతి అర్హుడైన ఓటరు ఫారం పూర్తి చేశారా లేదా ఒకసారి పరిశీలించాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. తల్లిదండ్రులు, భార్యాభర్తలు, పిల్లలు, పెద్దలు అందరి వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అలాగే మీ బంధువులు, స్నేహితులు, పొరుగువారిలో ఇంకా ఫారాలు సమర్పించని వారు ఉంటే వారికి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ స్పందిస్తేనే జిల్లాలో వందశాతం లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు.
రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుత పురోగతి.... జిల్లాలో ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఇంకా అనేక మంది ఓటర్లు ఫారాలు సమర్పించాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు నమోదైన నియోజకవర్గాల వారీ పురోగతి ఇలా ఉంది:- ఇబ్రహీంపట్నం -- 66.31%- ఎల్.బి. నగర్ -- 45.95%- మహేశ్వరం -- 50.18%- రాజేంద్రనగర్ -- 51.94%- శేరిలింగంపల్లి -- 50.88%- చేవెళ్ల -- 76.37%- కల్వకుర్తి -- 83.84%- షాద్‌నగర్ -- 81.82%మొత్తం -- 57.70% ఈ గణాంకాలను పరిశీలిస్తే కొన్ని నియోజకవర్గాల్లో మంచి పురోగతి కనిపిస్తున్నప్పటికీ మరికొన్ని ప్రాంతాల్లో ఇంకా పెద్దఎత్తున ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

### ఇంకా ఆలస్యం చేయవద్దు....

ఇప్పటికే ఫారం అందుకున్నప్పటికీ "రేపు చూద్దాం", "తర్వాత ఇస్తాం" అనే నిర్లక్ష్యాన్ని వీడాలని చివరి రోజుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందన్నార
ు. అందుకోసం ఈ రోజే సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి ఫారాన్ని సమర్పించడం మంచిదన్నారు. ప్రతి ఓటరికి సందేశం మీ ఓటు -- మీ స్వరం. మీ పేరు -- ఓటరు జాబితాలో ఉండాలి. మీ ఫారం --
వెంటనే బీఎల్‌వోకు అందజేయాలి. ఇంకా 10 రోజులే... ఈ రోజే స్పందించండి. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\